# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 60 | సోమవారం 03-03-2025 | పేజీలు : 12 | వెల-6




## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు....

దాని ప్రకారమే నడుచుకుంటున్నా: రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్

రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి

వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ

ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన రంగం అభివృద్ధి కోసం కూడా అంతే

-మిగతా2లో

## స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు

హైదరాబాదులో నటి, నిర్మాత కృష?వేణి సంస్మరణ సభ

హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు

చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని సూచన



దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి

-మిగతా2లో

## సమన్వయ కమిటీని ప్రకటించిన జనసేన

మార్చి 14న జనసేన పార్టీ ఆవిరావీ సభ

పవన్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో సభ

ప్రతిషా'త్మకంగా తీసుకున్న జనసేన హైకమాండ్



పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ ఆవిరావే సభ మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించాక నిర్వహిస్తున్న తొలి ఆవిరావే సభ కావడంతో జనసేన వర్గాలు

-మిగతా2లో

## మంత్రి పదవిపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు

ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ఇప్పటివరకు దక్కని మంత్రి పదవి

తనకేమీ అసంతృప్తి లేదన్న గోరంట్ల

ఎన్టీఆర్ విధేయుడ్ని, చంద్రబాబు వ్యతిరేకిని అనే వాదనలో నిజం లేదని వెల్లడి



టీడీపీలో తానే అందరికంటే సీనియర్ అని, మంత్రి పదవి దక్కనందుకు తనకేమీ బాధలేదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజకీయపరంగా చూస్తే చంద్రబాబు తనకంటే సీనియర్ కావొచ్చేమో కానీ, టీడీపీలో మాత్రం చంద్రబాబు కంటే తానే సీనియర్ అని వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో

-మిగతా2లో

## 'ఎమ్మెల్సీ' ఓట్ల లెక్కింపు నేడే

### నేటి ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం

ఒక ఉపాధ్యాయ, 2 గ్రాడ్యుయేట్ స్థానాలకు గత నెల 27న పోలింగ్

మొదటి ప్రాధాన్య ఓటుతో నెగ్గకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ

తదుపరి ప్రాధాన్య ఓటు మేరకు విజేతను ప్రకటించనున్న అధికారులు

ప్రక్రియ పూర్తికి సుదీర్ఘ సమయం.. షిఫ్టుల వారీగా లెక్కింపు సిబ్బంది సిద్ధం



**రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ శాసన మండలి స్థానాలకు గత నెల 27న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృషా?, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతోపాటు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి.**

విశాఖపట్నం, మార్చి 2 : రెండు పట్టభద్రుల స్థానాల్లో టీడీపీ నాయకులతోపాటు పదుల సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయస్థానంలో ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు కూటమి మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో మూడు స్థానాల్లోనూ ఎన్నికల పోరు సాధారణ ఎన్నికలను తలపించింది. సోమవారం జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌కు ఆయా జిల్లాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి

-మిగతా2లో



## జలాశయాలకు వేసవి గండం!

గత ఏడాది కంటే కాస్త నయం

కానీ, వేసవితో ముందు కష్టం

సాగర్, శ్రీశైలంలో తగ్గిన నీటిమట్టం

ప్రస్తుతం శ్రీశైలంలో 76 టీఎంసీలు

నాగార్జునసాగర్‌లో 169 టీఎంసీల నిల్వ

రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో ఆశాజనకం

మరికొన్ని జిల్లాల్లో వట్టిపోతున్న వైనం

రిజర్వాయర్లలో తగ్గుతున్న నీరు

రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోతున్నాయి. గత ఏడాది నీటి వనరులతో పోల్చుకుంటే ప్రస్తుత పరిస్థితి కాస్త నయమనిపిస్తున్నా.. మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న వేసవి నేపథ్యంలో జల వనరుల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం నీటి

-మిగతా2లో



పల్లె వెలుగు

సోమవారం 03-03-2025

# జలాశయాలకు వేసవి గండం!

లభ్యత బాగానే ఉంది. కానీ, ఇదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో జలాశయాలు అడుగంటి కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని వేసవిలో నీటి కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

**అట్టడుక్కు వంశధార** శ్రీకాకుళం జిల్లాలోని కీలకమైన గొట్టా బ్యారేజీ పూర్తిస్థాయి నీటి మట్టం 38.10 మీటర్లు కాగా.. ప్రస్తుతం 35.45 మీటర్లు ఉంది. ఒడిశా కొండల నుంచి(క్యాచ్‌మెంట్ ఏరియా) 30 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోంది. గత ఐదు నెలలుగా క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు కురవలేదు. దీంతో గొట్టా బ్యారేజీలో నీటి నిల్వ తగ్గుతోంది. హిరమండలం వద్ద వంశధార రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. స్థానికంగా కురిసిన వర్షాలకు 4 టీఎంసీలు రిజర్వాయర్‌లోకి చేరింది. అయితే గొట్టా బ్యారేజీ ఎడమ ప్రధాన కాలువ ద్వారా కొంతనీటిని సాగుకు విడిచి పెట్టారు. మరికొంత నీటిని ఉద్దానం తాగునీటి ప్రాజెక్టుకు పంపిస్తున్నారు. దీంతో వంశధార రిజర్వాయర్‌లో నీరు అడుగంటుతోంది.

**సాగర్‌లో 'వారబందీ'** నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టులో 'వారబందీ' విధానం అమల్లోకి రానుంది. జలాశయంలో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో జలవనరుల శాఖ ఈ నిర?యం తీసుకుంది. 9 రోజుల పాటు నీటి సరఫరా ఉంటుంది. తదుపరి 6 రోజులు నీటి సరఫరాను నిలిపివేస్తారు. జోన్-1 పరిధిలో ఆరు రోజులు నీటి సరఫరా నిలిపివేస్తారు. జోన్-2 పరిధిలో నీటి సరఫరాను కొనసాగిస్తారు. వారబందీ అమలుపై వరి రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆయకట్టు పరిధిలోని పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో వరి సాధారణ విస్తీర?ం 1,05,695 ఎకరాలు కాగా 86,730 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. మిరపకు మార్చి నెలాఖరు వరకు నీటి అవసరం ఉంటుందని రైతులు తెలిపారు. వరికి ఏప్రిల్‌లో రెండు వారాల పాటు నీరు కావాలని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో ఏకైక అతిపెద్ద జలాశయం గాజులదిన్నె ప్రాజెక్టు (జీడీపీ) గరిష' నీటి మట్టం 377 మీటర్లు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 4.5 టీఎంసీలకు 2.62 టీఎంసీల నిల్వ ఉంది. సాగుకు పోను మరో 1 టీఎంసీ వేసవి అవసరాలకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. కర్నూలు నగరంతో పాటు కోడుమూరు, డోన్, క్రిష?గిరి, బండకట్టు సమగ్ర నీటి పథకాలకు ఇబ్బంది ఉండదని ఇంజనీర్లు అంటున్నారు. కాగా, తుంగభద్ర జలాశయంలో ఈ ఏడాది నీటి నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.78 టీఎంసీలకుగాను ప్రస్తుతం 32.49 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గమైన మెట్టప్రాంతం అన్నవరంలో పంపా రిజర్వాయర్ నీటిమట్టం తక్కువగా ఉంది. ఎన్నికల కోడ్ కారణంగా టెండర్లు నిలుపుదల చేశారు. దీనివల్ల నీటి ఎద్దడి ప్రారంభమైంది. 105 అడుగుల గరిష' నీటిమట్టం కలిగిన రిజర్వాయర్‌లో ప్రస్తుతం 86 అడుగులు మాత్రమే ఉంది. దీంతో సాగునీరు ఎలా ఉన్నా భూగర్ేజలాలు అడుగింటిపోయి అన్నవరం పరిసర ప్రాంత వాసులకు నీటికష్టాలు తప్పేలా లేవు.

**కర్నూలుకు కష్టం లేనట్టే!** ఉమ్మడి కర్నూలు జిల్లా జలాశయాల్లో నీటి నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి. పక్కా ప్రణాళిక, పొదుపుగా నీటిని వినియోగించుకుంటే రబీ ఆయకట్టుతో పాటు వేసవి తాగునీటి అవసరాలకు డోకా ఉండదని ఇంజనీర్లు చెబుతున్నారు. శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టులతో కలిపితే 131.264 టీఎంసీల మేర నీరు అందుబాటులో ఉంది. ప్రస్తుతం కేసీ కెనాల్ పరిధిలో 92,200 ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది. హంద్రీనీవా పరిధిలో దాదాపు 25వేల ఎకరాలు సాగులో ఉంది. ఈ నెలాఖరు వరకు నీటిని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కాలువకు 674 క్యూసెక్కులు, హంద్రీనీవాకు 1,350 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు.

**నంద్యాల జిల్లాలో..** రానున్న వేసవి నేపథ్యంలో నంద్యాల జిల్లాలో సాగు, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా ఆయా రిజర్వాయర్లలో అధికారులు నీటి నిలువలను సిద్ధం చేశారు. జిల్లాలో గోరుకల్లు, వెలుగోడు, అవుకు ప్రధాన రిజర్వాయర్లు కాగా తెలుగు గంగ పరిధిలోని వెలుగోడు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 9.2 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్సార్బీసీ పరిధిలో ఉన్న గోరుకల్లు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 9.2 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో గోరుకల్లు, వెలుగోడు, అవుకు రిజర్వాయర్ల పరిధిలో తాగు, సాగునీటికి ఇబ్బందులు లేవు.

# 'ఎమ్మెల్సీ' ఓట్ల లెక్కింపు నేడే

చేశారు. అయితే, ఈ లెక్కింపు ప్రక్రియ రోజురోజంతా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఓట్ల లెక్కింపు క్లిష్టం పట్టభద్రుల ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలు మాత్రమే వినియోగించారు. నిబంధనల ప్రకారం పోలైన ఓట్లలో చెల్లనివి పక్కన పెడతారు. మిగిలిన ఓట్లలో 50 శాతం పైబడి మొదటి ప్రాధాన్య ఓటు ఏ అభ్యర్థికి లభిస్తుందో.. వారినే విజేతగా ప్రకటిస్తారు. ఒకవేళ మొదటి ప్రాధాన్య ఓటు మార్కును చేరుకోకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు. రెండో ప్రాధాన్య ఓటుని లెక్కిస్తారు. అప్పుడు కూడా సగం కంటే తక్కువగా ఉంటే తర్వాతి ప్రాధాన్య ఓటును పరిగణనలోకి తీసుకుంటారు. అభ్యర్థుల గెలు పు, ఓటముల్లో మొదటి ప్రా?ధాన్యత ఓటుతో పాటు ఇతర ప్రాధాన్యతా ఓట్లు కూడా కీలకమవుతాయి. ప్రాధాన్యతా ఓట్లను బట్టి ఫలితం నిర్దేశించాల్సి ఉన్నందున ఈ ప్రక్రియలో జాప్యం తప్పకపోవచ్చని భావించి ఆ మేరకు షిఫ్టుల వారీగా లెక్కింపు సిబ్బందిని సిద్ధం చేశారు. ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గంలో టీడీపీ పక్షాన పేరాబత్తుల రాజశేఖరం, పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవుల మధ్య పోటీ నువ్వా-నేనా అన్నట్లుగా ఉంది. స్వతంత్ర అభ్యర్థులు కూడా బలమైన పోటీ ఇస్తున్నారు. 2,18,902 ఓట్లు పోలయ్యాయి. ఏలూరులోని సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి క ృషా?-గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ గుంటూరులోని ఏసీ కళాశాలలో జరగనుంది. 2,41,502 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**సాయంత్రానికే ఉత్తరాంధ్ర ఫలితం!** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఓట్ల లెక్కింపు ప్రక్రియ విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. మొత్తం 22,493 మంది ఓటర్లు ఉండగా 20,794 మంది(92.45 శాతం) ఓటు వేశారు. తొలి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలితే సాయంత్రం 6 గంటల తర్వాత విజేత పేరు ప్రకటిస్తారు.

## స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారువెంకయ్యనాయుడు

ఆలోచించాలని అన్నారు. చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు. ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత క ృష?వేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

## మంత్రి పదవిపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు

ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రారంభమైంది 1982లో అని, అప్పటినుంచి తాను పార్టీలో ఉన్నానని వివరించారు. పదవి ఇచ్చినా, ఇవ్వకపోయినా పార్టీ కోసం నిలబడ్డానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు.

"మొన్నటి ఎన్నికల తర్వాత మంత్రి పదవి ఇస్తారేమోనని ఆశించాను... కానీ ఇవ్వలేదు. వివిధ సమీకరణాలో, ఇంకేమైనా సామాజిక కారణాలో... నాకనవసరం. అంతమాత్రాన అసంత ృప్తి చెందాల్సిన పనిలేదు. నా పని నేను చేసుకుంటూ పోతాను.

నేను మొదటి నుంచి ఎన్టీఆర్ భక్తుడ్ని. రామారావు గారి కోసం ఆఖరుదాకా ఉన్నాను... ఉంటాను కూడా. 1996లో రామారావు గారి కోసం పోరాటం చేశాను. ఆ తర్వాత చంద్రబాబు పిలుపు మేరకు మళ్లీ టీడీపీలోకి వచ్చాను. అప్పటి నుంచి పార్టీలో బీఫారాలు ఇస్తున్నారు... గెలుస్తున్నాను... అలా జరిగిపోతూ ఉంది" అంటూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వివరించారు. రామారావుకు విధేయుడ్ని, చంద్రబాబుకు వ్యతిరేకిని అనే ముద్రతో మంత్రి పదవి ఇవ్వడంలేదు అనే వాదనలో నిజం లేదు అని స్పష్టం చేశారు.

గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇప్పటివరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తొలిసారిగా 1983లో గెలిచారు. మొత్తం 11 సార్లు పోటీ చేసిన ఆయన నాలుగు పర్యాయాలు మాత్రం ఓటమి చవిచూశారు.

# నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు

పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు. కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, ఇవాళ వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు క్లియరెన్స్ శుభవార్తను మీతో పంచుకోవడం సంతోషదాయకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో ఎయిర్ పోర్టు విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు.

# ఆవిర్భావసభ సమన్వయ కమిటీని ప్రకటించిన జనసేన

ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. తాజాగా, జనసేన ఆవిరావ సభ సమన్వయ కమిటీని ప్రకటించారు. కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సమన్వయ కమిటీ... క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీ, లాజిస్టిక్స్ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తుందని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. జనసేన ఆవిరాభ సభ సమన్వయ కమిటీ సభ్యులు వీరే...

కందుల దుర్గేశ్
బాలినేని శ్రీనివాసరెడ్డి
ఏవీ రత్నం
కొత్తపల్లి సుబ్బారాయుడు
పి.హరిప్రసాద్
పడాల అరుణ
తమ్మినేని వెంకటేశ్వర్లు
పాలవలస యశస్వి
లింగోలు సత్యనారాయణ
యిర్రింకి సూర్యారావు

## జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ కు సిఎం రేవంత్ రెడ్డి విషెస్...!!!





**హైదరాబాద్, పల్లె వెలుగు మార్చి 02 :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దంపతులు జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డినీ రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. నగర అభివ ృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నందుకు, మహిళల అభివ ృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందుకు శ్రీలత శోభన్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఈ సందర్భంగా సీఎం ఆకాంక్షించారు.

## విఠలేశ్వరున్నీ దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నాగల్ గిద్ద మండలం మార్చ్ 2/ పల్లె వెలుగు** నగల్ గిద్ధ మండల పరిధిలోని ఏనాక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విఠలేశ్వర మందిరంలో సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి అనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు అంజి రెడ్డి %జూఖఎం% వైస్ చైర్మన్,విఠల్ రెడ్డి,నర్సప్ప మాజీ ఎంపీటీసీ,శ్రీనివాస్ రెడ్డి,అంజి రెడ్డి మాజీ సర్పంచ్, సంగన్న న్యాయవాది, గుండె రావు పాటిల్,మల్ల రెడ్డి,రాజు రెడ్డి,విఠల్,సంజీవ రెడ్డి,మారుతి,అనిల్ రెడ్డి,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## భారీగా గంజాయి పట్టివేత

**- నిందితుడు వద్ద నుండి 102 కిలోల గంజాయి స్వాధీనం**

**- వాహనం సీజ్.. నిందితుడి అరెస్ట్...**

**- డీసీపీ ఎం. రాజేష్ చంద్ర**










**చౌటుప్పల్ పల్లె వెలుగు మార్చి 02,** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి కారులో గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తున్నారని చౌటుప్పల్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ పర్యవేక్షణలో స్థానిక పోలీసులు పంతంగి టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం మాటువేసి సుమారు 102 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భువనగిరి డీసీపీ ఎం. రాజేష్ చంద్ర చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన నిఖిల్ కైలాస్ గైక్వాడ్ (36), అనే వ్యక్తి కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి విక్రయించేవాడు. తాను సొంతంగా గంజాయిని వ్యాపారం చేస్తే నష్టాలు వస్తుండడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సేతు అనే వ్యాపారిని కలిసి గంజాయి వ్యాపారం గురించి వివరించాడు. కాంట్రాక్ట్ పద్ధతిన సేతుతో ఒప్పందం కుదుర్చుకొని గంజాయి రవాణా ప్రారంభించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని నర్సీపట్నంనకు చెందిన వీరబాబు అనే వ్యక్తిని కలిసి 102 కిలోల గంజాయి కొనుగోలు చేసి మారుతీ కారులో విజయవాడ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలించేందుకు పథకం రచించాడు.

**కారు నెంబర్ ప్లేట్లను మారుస్తూ రవాణా** అఖిల్ కైలాస్ గైక్వాడ్ తన తెలివిని ఉపయోగించి ఎక్కడా కూడా పోలీసుల కంటపడకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర వరకు కారులోనే గంజాయిని తరలించడంలో ఆరితేరి పోయాడు. నర్సీపట్నంలోని వీరబాబు దగ్గరకు వెళ్లేటప్పుడు కారుకు ఏపీ రిజిస్ట్రేషన్ తో ఉన్న నెంబర్ ప్లేట్ ను బిగించుకొని వెళ్లి గంజాయి ఖరీదు చేయడం, అక్కడి నుంచి హైదరాబాద్ మీదుగా కరా?టక వెళ్లేలోపు మార్గమధ్యలో కరా?టక నెంబర్ ప్లేట్ మార్చడం.. ఆ తరువాత మహారాష్ట్ర బోర్డర్ చేరుకునే లోపు మహారాష్ట్ర నెంబర్ ప్లేట్ బిగించుకుంటూ పోలీసులకు చిక్కకుండా గంజాయి వ్యాపారం చేయడం అలవాటుగా మారింది.

**పక్కా సమాచారంతో పట్టివేత** విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి మారుతీ కారులో మహారాష్ట్రకు గంజాయి రవాణా కొనసాగిస్తున్నారని చౌటుప్పల్ పోలీసులకు శనివారం సాయంత్రం పక్కా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన చౌటుప్పల్ పోలీసులు స్థానిక ఏసీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పంతంగి టోల్ ప్లాజా వద్ద మాటువేసి కూర్చున్నారు. ఏపీ నుంచి కారులో గంజాయి రవాణా చేస్తూ నిఖిల్ కైలాస్ గైక్వాడ్ పంతంగి టోల్ ప్లాజా వద్దకు చేరుకున్నాడు. కారును తనిఖీ చేసి 51 ప్యాకెట్లలో ఉన్న 102 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి సెల్ ఫోను, మారుతీ కారు సీజ్ చేశామని డీసీపీ తెలిపారు.

**స్థానిక పోలీసులకు ప్రోత్సాహకాలు** అత్యంత చాకచక్యంగా నిర్వహణ కొనసాగిస్తూ పంతంగి టోల్ ప్లాజా వద్ద సుమారు 100 కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్న సందర్భంగా చౌటుప్పల్ పోలీసులను భువనగిరి డీసీపీ ఎం. రాజేష్ చంద్ర ఆదివారం అభినందించారు. ప్రోత్సాహక బహుమతిగా పారితోషికాన్ని అందజేశారు. విలేకరుల సమావేశంలో చౌటుప్పల్ ఏసీపీ పి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్, భూదాన్ పోచంపల్లి ఎస్ఐ ఎల్ భాస్కర్ రెడ్డి, చౌటుప్పల్ ఎస్ఐ లు కనకటి యాదగిరి, క ృష?మల్ సురా, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, యాదవ రెడ్డి, భరద్వాజ్, సందీప్, పాపయ్య తదితరులు ఉన్నారు.

## దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మార్చ్/02/ పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్ర %×% శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి తండ్రి దుద్దిళ్ళ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి జయంతి సందర్భంగా శాసనసభ లాంజ్ లో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన లితెలంగాణ రాష్ట్ర సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ మధుసుధనాచారి, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ మరియు లెజిస్లేచర్ సెక్రటరీ డా.వి నరసింహచార్యులు తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు



# షార్ట్ సర్క్యూట్ వల్ల బర్రెలు చనిపోయి జీవనోపాధి కోల్పోయిన పాడియజమాని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

## పశు సంవర్ధక శాఖ ద్వారా నష్టపరిహారం చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.



సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల మండలం, మహదేవపురం గ్రామంలో నిన్నటి దినం తెల్లవారుజామున జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వల్ల పశువుల పాక పూర్తిగా కాలిపోయి, అందులో ఉన్న 12 ఫారం బర్రెలు సుమారు 12 లక్షల విలువ చేసే బర్రెలు అగ్నికి ఆహుతి అయినవి. అందువల్ల పాడే పరిశ్రమను నమ్ముకుని పాడి గేదెలను పెంచి పోషిస్తూ జీవనం సాగిస్తున్న షేక్ మహబూబ్ సాహెబ్ సన్నాఫ్ నడిపి హుస్సేన్ సాహెబ్, అతని భార్య యాస్మిన్ కుటుంబం మొత్తం జీవనోపాధి కోల్పోయి నది. ఈ కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, రైతు సంఘం నాయకులు మండల నాయకులు మాలి మరియు కాశీ రావు గారు పరామర్శించారు. ఈ సందర్భంగా రైతుసంఘ నాయకుడు రామ చంద్రుడు గారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సజీవ దహనం అయ్యి మూగజీవాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన పాడియజమాని షేక్ మహబూబ్ సాహెబ్ గారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకొని వెంటనే పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ అధికారుల ద్వారా ఆర్థిక సహాయం అందించాలని, వారికి జీవనోపాధి కల్పించాలని కోరారు. అలాగే నిత్యం పాలు సరఫరా చేయించుకొనే హెరిటేజ్ డైరీ వారు కూడా ఆర్థిక తోడ్పాటు అందించాలని, ప్రభుత్వం పశువుల ప్రభుత్వబీమా ద్వారా కూడా ఆదుకోవాలని మళ్లీ ఆ కుటుంబానికి జీవనోపాధి కల్పించాలని కోరారు.

టి. రామచంద్రుడు జిల్లా సహాయ కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి అక్రమ అరెస్ట్ ను ఖండించండి

## -సిపిఐ నంద్యాల జిల్లా సమితి




నంద్యాల ప్రతినిధి. మార్చి 02.పల్లె వెలుగు :ఎల్ జి పాలిమార్చ్ కేసుకు సంబంధించి భాదితుల తరుపున పోరాడినందుకు అప్పటి ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి నేడు నాన్ బెయిలబుల్ వారెంట్ వుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నానిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వామపక్ష ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు. సీపీఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు. కోరారు.రాష్ట్రవ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం టిడిపి సీపీఐ జనసేన సిపిఎం నాయకులు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేయాలని అధికార పార్టీ. నాయకులు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చినప్పుడు సానుకూలంగా స్పందించి రద్దుకు హామీ ఇచ్చారని అనేక కేసుల్లో ఉన్న నాయకులు ప్రజా ధనాన్ని సహజ వనరులను దోపిడీ చేస్తున్న నాయకులు బయట ప్రాంతంలో తిరుగుతున్నారని వారిని ఏమాత్రం పట్టించుకోకుండా అధికార పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను రద్దు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వము ఇచ్చిన మాట మరిచి ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అమానుషమని వెంటనే సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే.వి.వి సత్యనారాయణమూర్తి( నాని) ని బేషరతుగా విడుదల చేయాలని పై నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృప అందరిపై ఉండాలి

## రు.1కోటితో దేవాలయ అభివృద్ధికి భూమి పూజ

## వనపర్తిలో ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం



వనపర్తి చీప్ బ్యూరో మార్చి 2 పల్లె వెలుగు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృషా?రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి దేవాలయానికి రాగా మంగళ వాయిద్యాలతో వారికి ఆలయ అర్చకులు పూర?కుంభ స్వాగతం పలికారు. అంతకుముందు రూ. 1కోటి నిధులతో దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయంలో ముఖ్యమంత్రి కి ఆలయ అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.1 కోటితో అభివృద్ధి పనులు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఇంకా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబేదుల్లా కొత్వాల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విషు?వర్ధన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల . మార్చి 02 . పల్లె వెలుగు :ఈ నెల 03వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 03వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీడీపీ నేత బీద రవిచంద్ర యాదవ్ కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన మంత్రి నారా లోకేశ్

టీడీపీ నేత బీద రవిచంద్ర యాదవ్ కుమారుడి వివాహ రిసెప్షన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. శంషాబాద్ లోని ఫోర్ట్ గ్రాండ్ లో ఏర్పాటుచేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు గోకుల్ రిష్వంత్, దివ్యలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుఛ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




# పదవ తరగతి భవిష్యత్తుకు దిశ

## 100% ఫలితాల కోసం ప్రత్యేక ప్రణాళిక

## మార్చి 17 నుంచి పబ్లిక్ పరీక్షలు

## ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహణ





జూపాడు బంగ్లా మార్చి 2 పల్లె వెలుగు విద్యార్థి దశలో పదవ తరగతి తొలి మెట్టు దశ దిశలో నిర్దేశిస్తుంది. తొలి మెట్టు సరిగా పడితే భవిష్యత్తు అంతా బాగుంటుందనేది ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆశ పదోతరగతి ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంక్ష విద్యార్థుల్లోనే కాకుండా ఉపాధ్యాయులలోనూ బలంగానే ఉంటుంది. దీనికి అనుగుణంగా పదవ తరగతి పరీక్షల కోసం సన ద్ధం చేసేందుకు కసరత్తు మొదలుపెట్టారు. పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎన్నో ప్రతిభా పురస్కారాలు ఉపకార వేతనాలు లభిస్తాయి. పరీక్షలకు కేవలం మరో 15 రోజులు మాత్రమే ఉండడంతో ఈ ప్రక్రియ మరింత ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఆయా సబ్జెక్టులకు విద్యార్థులకు అర్థమయ్యేలా సులుబ తరముగా బోధిస్తూ మంచి వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి తొమ్మిది గంటల వరకు మళ్లీ సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదున్నర గంటల వరకు ప్రత్యేక తరగతులు స్టడీ అవర్స్, స్లిప్ టెస్ట్ లు , నిర్వహిస్తున్నారు. రైతులకు వచ్చిన మార్కులకు ఆధారంగా వారిని గ్రూపులుగా విభజించి సబ్జెక్టులకు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మేలుకోలు నేర్పి వారి కూడా ఏ గ్రేడ్ విద్యార్థులు లాగా తీర్చిదిద్దడం పై ఉపాధ్యాయులు దృష్టి సారీ%శీ%చారు. మండల వ్యాప్తంగా మొత్తము ఉన్నత పాఠశాలలో ఒక మోడల్ స్కూల్ ఒక కస్తూర్బా గాంధీ మహిళా పాఠశాల ఉన్నాయి. మండల వ్యాప్తంగా మొత్తం 446విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ప్రశ్న: జూపాడుబంగ్లా ఉన్నత పాఠశాల ఎంతమంది పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు.? హెచ్ఎం: జూపాడుబంగ్లా ఉన్నత పాఠశాలలో 99 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారు. ప్రశ్న:- విద్యార్థుల భవిష్యత్తుపై మీ అభిప్రాయం? హెచ్ఎం:- ప్రతి విద్యార్థి వ్యక్తిగత క్రమశిక్షణ పదో తరగతి నుంచి ప్రారంభమవుతుంది. ముఖ్యముగా తల్లిదండ్రులు గౌరవిస్తూ ఉపాధ్యాయులు పూజిస్తూ క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలు చేరుకోగలరు తారు.ల్ణ ప్రశ్న:- విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?ల్ణ హెచ్ఎం:- విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు తరచూ అవగాహన సదస్సులు పరీక్షల ద్వారా ఒత్తిడిని తగ్గించేందుకు కృషి చేస్తున్నాము. ప్రశ్న:- విద్యార్థులకు క్రమశిక్షణ పై మీ అభిప్రాయం? హెచ్ఎం:- ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి. క్రమశిక్షణ కలిగి ఉంటే ప్రతి పరీక్షలోనూ విజయం సాధించగలుగుతారు ప్రశ్న:- విద్యార్థులకు మీరు ఇచ్చే సలహా? హెచ్ఎం:- పదవ తరగతి జీవితాన్ని మలుచుకునే సమయం మలుపు తిప్పే తరగతి ఇప్పుడు కష్టపడి చదువుతే భవిష్యత్తు అంతా పూలబాటగా ఉంటుంది. పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో ప్రణాళిక బద్ధంగా చదువుకుని పరీక్షలకు స నద్ధం కావాలి. అన్ని సబ్జెక్టులకు విద్యార్థులు సమ ప్రాధాన్యత ఇవ్వాలి. ఏ ఒక సబ్జెక్టును అశ్రద్ధ చేయకూడదు. ఇబ్బందిగా ఉన్న సబ్జెక్టులపై పరీక్షలు ముందుగానే అనుమానాలను నిష్పత్తి చేసుకొని. మంచి మార్కులు సాధించడానికి కృషి చేయాలి. పరీక్ష లు దగ్గర పడే కొద్ది ఒత్తిడి పెరుగుతుంది. ప్రశ్న:- వెనుకబడిన విద్యార్థుల కోసం ఏం చర్యలు తీసుకున్నారు? హెచ్ఎం:- ప్రతిరోజు విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నాము. వీరిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పాటు వ్యక్తిగత పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నాము. దీంతో ప్రతి విద్యార్థికి కార్పొరేట్ స్కూల్ లకు అనుగుణంగా తరీదే చేస్తున్నాము. పరీక్షల వేల విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురి కావడం సహజం. పోటీ తత్వంలో పాటు తల్లిదండ్రులు ఆరా తీయడంతో ఆ ఒత్తిడి మరింత పెరుగుతుంది. పగలు రాత్రి తేడా లేకుండా పుస్తకాలతో కుస్తీ పట్టడం మూలముగా తిండిపై ధ్యాస తగ్గిపోతుంది. ఫలితముగా విద్యార్థుల్లో నీరసం, కళ్ళు తిరగడం, నిద్రలేమి ఇతరత్రా సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సులభముగా అర్థమయ్యే రీతిలో పాఠాలు నేర్పిస్తూ ఎప్పటికప్పుడు చదివింది మర్చిపోకుండా తిరిగి రాయించే పద్ధతిని అమలు పరుస్తున్నాము. దీంతో మా విద్యార్థులు కఠోర దీక్షతో చదువుతూ 100% ఉత్తీర?త సాధించి మా పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాం.

## గ్రూపుల వారిగా భుజించి విద్యార్థులకు బోధన

ఉపాధ్యాయులు విద్యార్థులను గ్రూపులుగా విభజించి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నాము. దీనివలన విద్యార్థిని అభ్యాసన స్థితి ఉపాధ్యాయునికి అర్థమయి ఉంటేనే సబ్జెక్టుల వారిగా కూడా విద్యార్థులకు సలహాలు సూచనలు అందిస్తున్నారు. విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో దోహదపడుతుంది చిన్న మద్దిలేటి హెచ్ఎం, జూపాడుబంగ్లా

# రేవంత్ రెడ్డీ... నీకు చేతనైతే చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు: హరీశ్ రావు

సీఎం రేవంత్ రెడ్డి నేడు ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపరిశీలనకు వెళ్లడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపరమైన అంశాలు నిర్లక్ష్యం చేసి ఆదరాబాదరాగా ఎస్ఎల్బీసీ పనులను పరుగెత్తించారని విమర్శించారు. కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యుకుహరంలోకి నెట్టారని మండిపడ్డారు. కార్మికుల ప్రాణాలు బలితీసుకుని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారని ధ్వజమెత్తారు. నీకు నిజాయతీ ఉంటే ఎస్ఎల్బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులు ఎవరో తేల్చాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పచ్చి అబద్ధాలు మాట్లాడడం, నోటికి వచ్చినట్టు కారుకూతలు కూయడం ఇక ఆపేయాలని... ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే పనులు జరగవని, ఒళ్లు వంచి పనిచేస్తేనే పనులు జరుగుతాయని తెలిపారు.

# ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం..

## రైతులు,ప్రజలుఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్



మద్రిపాడు మార్చి 02 పల్లె వెలుగు: రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో 10 గంటల నుండి 2 గంటలు సమయంలో నిర్వహించబడునని..ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడునని రైతులు ప్రజలందరూ వారి యొక్క భూ మరియు ఇతర ఇద్దరు సమస్యల పరిష్కారం కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా దరఖాస్తు చేసుకోని..అందుకు తగిన రసీదు పొంది నిరీ?త కాల వ్యవధిలో మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవద్దు గలరని ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పకడ్బందీగా ఓపెన్ పరీక్షలు నిర్వహించాలి.




ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి, 2 రాష్ట్రంలో సోమవారం నుండి ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని జిల్లా అధికారులు ఎటువంటి మాస్ కాపీటింగ్ నిర్వహించకుండా పకడ్బందీగా సిసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించాలని %ణ్ఖీ×% ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు.ఆదివారం కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహణకు విద్యార్థుల వద్ద నుండి మాస్ కాపిటింగ్ కోసం ఒక్కరి వద్ద నుండి వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహించి అమాయకపు పెద విద్యార్థుల వద్ద మాయమాటలు చెప్పి కాపీలు నిర్వహిస్తాం,మీ తరుపున వేరే వాళ్ళతో కూడా రాయిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు అన్నారు.ఎక్కువ డబ్బులు ఎందుకు ఇవ్వాలని విద్యార్థులు ప్రశ్నిస్తే జిల్లా కో.ఆర్డినేటర్,అధికారులకు కూడా మామూలు ఒక్కొక విద్యార్థికి 400 రూపాయలు ఇస్తున్నామని తిరిగి బదులుస్తున్నారు అన్నారు.ఇంత ఎద్దేచ్చేగా కపోయింగ్ కు డబ్బులు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.ఓపెన్ ఇంటర్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరగాలని,డబ్బులు వసూలు చేసిన డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో %ణ్ఖీ×% ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో నాయకులు అనిల్,తులసి పాల్గొన్నారు.

# చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లిన సీఎం స్టాలిన్

సంగీత జ్ఞాని ఇళయరాజా మార్చి 8వ తేదీన లండన్ లో భారీ సింఫనీ నిర్వహించబోతున్నారు. ఆసియాకు చెందిన వారు గతంలో ఎవరూ సింఫనీ నిర్వహించిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేడు చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లారు. లండన్ లో భారీ ఆర్కెస్ట్రా ప్రదర్శనకు ధైర్యంగా ముందుకొచ్చారంటూ ఇళయరాజాను స్టాలిన్ అభినందించారు. ప్రపంచవ్యాప్త తమిళ ప్రజల సంగీత శ్వాస... ఇళయరాజా అని అభివరి?ంచారు. ఈ సందర్భంగా స్టాలిన్... శాలువా కప్పి ఇళయరాజాను సత్కరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తనను కలవడం పట్ల దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఎంతో బిజీ షెడ్యూల్ లో కూడా సీఎం స్టాలిన్ తన నివాసానికి రావడం, కొంతసేపు తనతో ముచ్చటించడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. సంగీతం పట్ల ముఖ్యమంత్రి స్టాలిన్ అభిరుచి తనను ఆనందానికి గురిచేసిందని తెలిపారు.

# 'ఆ నలుగురు' సేవ స్ఫూర్తిదాయకం : బిసి రాజారెడ్డి

## ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థ సభ్యులను అభినందించి సత్కరించిన బిసి రాజారెడ్డి ఆ నలుగురు స్వఛరేద సేవ సంస్థకు రూ. 25 వేల ఆర్థిక సాయం

బేతంచెర్ల మార్చి 2 పల్లె వెలుగు బేతంచెర్ల మండలంలో ఆ నలుగురు స్వఛరేద సేవ సంస్థ చేస్తున్న సేవలు పలువురికి సూర్తిదాయకం కలుగ చేస్తున్నాయని,బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆదివారం అన్నారు. బేతంచర్ల పట్టణానికి చెందిన వన్నూరుభాషా ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థను నెలకొల్పి, బేతంచెర్ల మండలంలో ఎక్కడైనా దిక్కు ముక్కు లేని అనాథలు చనిపోతే,ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థసభ్యులు కలిసి,సొంత ఖర్చులతో అనాథ మ ృతదేహాలకు అంత్య క్రియలు నిర్వహిస్తు ఉంటారు.ఈ విషయంను తెలుసుకున్న బనగానపల్లె గ్రామ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి, ఈ స్వఛరేద సేవా సంస్థ సభ్యులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో, వారికి సన్మానం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం బిసి గుర్రెడ్డి కాలనీలోని బిసి రాజారెడ్డి కార్యాలయం నందు ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపకుడు వన్నూరుభాషా , సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థకు చేదోడుగా ఉండాలనే సదుద్దేశంతో రూ.25 వేల ఆర్థిక సాయం వన్నూరు భాషాకు అందజేశారు. ఈ సందరరేగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ వన్నూరుభాషా చేస్తున్న సేవలు ఆదర్శంగా తీసుకొని,పలువురు స్వఛరేదంగా ప్రజలకు సేవ చేసేందుకు అడుగులు వేయాలన్నారు. వన్నూరుభాషా 2017లో ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థను స్థాపించి ఇప్పటివరకు దాదాపు 100కు పైగా అనాథ మ ృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. స్థానికులుగానీ, ఇతరులుగాని, పోలీసులు గానీ, అనాథ మ ృతదేహాల గురించి సమాచారం ఇచ్చిన వెంటనే,వన్నూరుభాషా స్పందించి అనాథ మ ృతదేహాలకు అంత్యక్రియలు చేయిస్తారని, అలాంటి గొప్ప సేవా కార్యక్రమం చేస్తున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. వ ృత్తి రీత్యా వెల్డింగ్ పని చేసుకుంటూ, ఆర్థికంగా లేకపోయినా ఎంతో బరువైన బాధ్యతను తన మీద వేసుకున్నాడన్నారు. మూఢనమ్మ కాలతో చాలామంది మ ృతదేహం ఎదురు వస్తున్న పక్కకు తప్పుకుంటారని , అలాంటిది నా అనేవారు లేక అనాథలు మరణిస్తే వారికి ఓ కుటుంబ సభ్యుడిగా సంప్రదాయబద్ధంగా, అంత్యక్రియలు చేస్తున్న వన్నూరుభాషాను ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో, మానవ



సంబంధాలు రోజురోజుకు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత కుటుంబీకులే ఆపద సమయంలో ఆదుకోవడానికి ముందుకు రాని ఈ కాలంలో బతుకుతున్నామన్నారు. వన్నూరు భాషా లాంటి వ్యక్తులు, అనాథ మ ృతదేహాలకు సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహిస్తుండడం అభినందనీయం అన్నారు. మనిషి చివరి మజిలీ మరణమే అని, ఏ దిక్కు లేక అనాథగా మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహిస్తూ ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థ సభ్యులు ఎంతో పుణ్యం సంపాదించుకుంటున్నారన్నారు. వారి సేవలను గుర్తించి అండగా నిలవాలని బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. మార్చి 02 . పల్లె వెలుగు :రాష్ట్ర వ్యాప్తంగా బిగ్ టీవీ 100 మెడికల్ క్యాంపులు నిర్వహించిందని. అందులో భాగంగా నంద్యాలలో రైతు నగరం ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ మెడికల్ క్యాంపును టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ముందుగా మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసిన బిగ్ టివి వారిని ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆయూరారోగ్యాలను ద ృష్టిలో పెట్టుకొని ఇలా ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం చాలా



సంతోషమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యాం సుందర్ లాల్ , బద్రిశెట్టి రవి , స్టూడెంట్స్ లీడర్ ముద్దం నాగ నవీన్ మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ ఆసుపత్రి లో కిడ్నీ విభాగం ప్రారంభం





## -ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష? -మూత్ర పిండాల సర్జన్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఇండస్ కిడ్నీ నూతన విభాగం

నంద్యాల ప్రతినిధి. మార్చి 02 .పల్లె వెలుగు ):నంద్యాల శ్రీనివాస్ నగర్ సెంటర్ లో నిర్వహిస్తున్న ఇండస్ హార్ట్ ఆసుపత్రిలో యురాలజీ సర్జన్ డాక్టర్ రమేష్, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ రజని దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన మూత్రపిండ శస్త్ర చికిత్సల విభాగాన్ని ఆదివారం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష? ప్రారంభించారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర పిపీడబ్ల్యూ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర శాఖ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ కన్సల్టేషన్ రూమ్, ఓ పి డి, ఆపరేషన్ థియేటర్, పోస్ట్ ఆపరేటివ్ రికవరీ వార్డు తదితర విభాగాలను ప్రారంభించారు. ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ డాక్టర్ రమేష్ గత ఏడు సంవత్సరాలుగా నంద్యాలలో శాంతిరాం ఆసుపత్రిలో మూత్రపిండ శస్త్ర చికిత్సల వైద్య సేవలు అందించిన అనుభవం తో ఇప్పుడు ఇండస్ ఆసుపత్రిలో యూరాలజీ (మూత్రపిండ) శస్త్ర చికిత్సల విభాగం ప్రారంభించడం అభినందనీయమన్నారు. డాక్టర్ రమేష్ మంచి నైపుణ్యం గల వైద్యులని, ఉత్తమ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. నంద్యాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాలలో పలువురు స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు వివిధ ఆసుపత్రులలో అందుబాటులోకి వచ్చాయని, గతంలో లాగా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాల లోనే చికిత్సలు పొందవచ్చని అన్నారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మూత్ర పిండాలు, మూత్రాశయం,మూత్ర నాళాల శస్త్ర చికిత్సలు,పిల్లలు కలగని మగ వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ కార్తీకి,డాక్టర్ భార్గవర్ధన రెడ్డి,డాక్టర్ జహంగీర్,డాక్టర్ క ృష? చైతన్య, కోటి శ్రీనివాస్ డాక్టర్ లలిత, డాక్టర్ హరిత, అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్









## -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

నంద్యాల ప్రతినిధి. మార్చి 02 . .పల్లె వెలుగు ) :నంద్యాల జిల్లా ఇంఛార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది లాంటి బడ్జెట్

## -ఏపీ బడ్జెట్ లో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా కేటాయింపులు జరిగాయిలి -ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన బడ్జెట్ -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్





నంద్యాల ప్రతినిధి. మార్చి 02 . పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి, అభివ ృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వరా?ంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందని . బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతుల, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా, ప్రాంతీయ అసమానతలు నీఅధిగమించేలా అభివ ృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు . గత ప్రభుత్వపు దుర్మార్గపు పన్నులు తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నుల భారం మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూరేలా బడ్జెట్ ను రూపొందించారని. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వ ృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి బడ్జెట్ లో మూలధన వ్యయానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందని 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59% ఖర్చు చేస్తే, 2019- 24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22% ఖర్చు చేసిందని. జగన్ పాలనలో మూలధన వ్యయం 60% తగ్గిందని. ఎన్టీఆర్ భరోసా కోసం రూ.27,518 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9407 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6300 కోట్లు, పోలవరానికి రూ.6705 కోట్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ ల కోసం రూ.3377 కోట్లు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ కోసం రూ.400 కోట్లు, రహదారుల నిర్మాణం కోసం రూ.4220 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.13600 కోట్లు . జూన్ 12, 2024 నాటికి ఉన్న రూ.22,500 కోట్ల పాత బకాయిలను, గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను కూటమి ప్రభుత్వం పున: ప్రారంభించిందని . ఎన్టీఆర్ భరోసా, దీపం-2.0 పథకాలకు రూ.31,613 కోట్లు విడుదల చేసి ప్రజలకు అండగా నిలబడిందన్నారు

మేనిఫెస్టో అమలుకు ప్రాధాన్యత: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి అద్దం పడుతుందని. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.4,000, దివ్యాంగులకు రూ.15 వేలు, అన్న క్యాంటీన్లు 204 ఏర్పాటు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్ లకు గౌరవ వేతనం పెంపు, 16,437 పోస్టులతో డీయస్సీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు పెట్టుబడి సాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్ లో రూ.6,300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా నిలబడుతుందని. సాగుకు అవసరమైన పెట్టుబడి వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందిస్తుందన్నారు. రైతే ముందు : కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో రైతే సంక్షేమమే ప్రధానం అన్న విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి స్పష్టమైందని. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని. పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపడం చారిత్రాత్మకం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైక్రో ఇరిగేషన్ కోసం 2024 జులైలోనే రూ.176 కోట్లు విడుదల చేసి అదనంగా 80 వేల హెక్టార్లను సాగులోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించింది అన్నారు - ధాన్యం పెండింగ్ బకాయిలను రూ.1674 కోట్లు చెల్లించడంతోపాటు ఈ 8 నెలల్లో 32.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలు రూ.7,564 కోట్లు చెల్లించడం జరిగింది. వైద్య రంగానికి ప్రాధాన్యతలి : గత ప్రభుత్వ అసమర్ధత వల్ల నిర్వీర్యమైన వైద్య రంగాన్ని గాడిలో పెట్టేలా బడ్జెట్ లో పెద్ద ఎత్తున రూ.19,265 కోట్లు నిధులు కేటాయించారు. మహిళా సంక్షేమంలి : మహిళ సంక్షేమమే కుటుంబ, సమాజ సంక్షేమమని మహిళా, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్ లో రికార్డు స్థాయిలో రూ.4,332 కేటాయించడం జరిగిందని. అలాగే విద్య, సాగునీటి రంగం, ఐటీ, పరిశ్రమలు, గ్రామీణాభివ ృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి ఇతర రంగాలకు బడ్జెట్ లో భారీ కేటాయింపులు చేశారు విద్యారంగం బలోపేతం : బడ్జెట్ లో 10.8% మేర నిధులు విద్యా రంగానికి కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2.43 లక్షల మంది విద్యకు దూరమవడం జరిగింది. పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు కేటాయించి విద్యా రంగాన్ని బలోపేతం చేసింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.15 వేలు 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వం ఇస్తుంది. సర్వేపల్లి రాధాక ృష? విద్యామిత్ర పథకం కింద 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కింద పౌష్టికాహారం అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 100 టాప్ విశ్వవిద్యాలయాల్లో మన విశ్వవిద్యాలయాలు నిలపడమే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తోంది సంక్షేమానికి పెద్దపీటలి : సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉప ప్రణాళికలకు కేటాయింపులు పెంచడం జరిగిందన్నారు గత బడ్జెట్ తో పోలిస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందిలి బీసీ సంక్షేమానికి రూ. 47,456 కోట్లు , ఎస్సీ సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లు , మైనారిటీ సంక్షేమానికి రూ.5,434 కోట్లు, సంక్షేమం కోసం రూ.10,619 కోట్లు కేటాయించి బడుగు బలహీనవర్గాల అభివ ృద్ధికి బాటలు వేశామన్నారు . గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో నిధులు కేటాయించి వివిధ పథకాలకు మళ్లించడం జరిగింది. నిధుల దారి మళ్లింపుకు అవకాశం లేకుండా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు .

# శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న డాక్టర్ గోగి శెట్టి నరసింహారావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి.

సిరివెళ్ల పల్లె వెలుగు సింహాచలం లో ని శ్రీ వరాహ లక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకున్న అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు మరియు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు గారు.దర్శనం అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగావారు ఇరువురు మాట్లాడుతూ కూటమి నేత ృత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుంది అని తెలియజేసారు. మొన్న ప్రవేశ పెట్టినరాష్ట్ర బడ్జెట్ నుంచి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలి అని ధ ృడ సంకల్పం తో పని చేస్తున్న మన ప్రియ తమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు మన విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ నారలోకేష్ గారికీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లపుడు ఉంటాయి అని ఈ సందరరేగా వారు తెలియజేసారు..



# కార్పొరేట్ 'టాలెంట్' టెస్టులు

రాష్ట్రంలో కొన్ని కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అడ్మిషన్ల కోసం విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆకర్షించకూడదంటూ.. అమల్లోకి తెచ్చిన నిబంధనలను తుంగలో తొక్కి 'టాలెంట్' టెస్టులు నిర్వహిస్తున్నాయి. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల కార్పొరేట్ మేనేజ్మెంట్లు టాలెంట్ టెస్టులు నిర్వహించాయి. వీటిపై ఫిర్యాదులు రావడంతో అధికారులు టెస్టులను అడ్డుకున్నారు. కానీ, అనేక చోట్ల అధికారులకు సమాచారం చేరేలోగా టెస్టుల నిర్వహణ పూర్తిచేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం టాలెంట్ టెస్టుల పేరుతో కార్పొరేట్ మేనేజ్మెంట్లు ఈ విధంగా అడ్డదారులు తొక్కుతున్నాయి. అడ్మిషన్ల కోసం టాలెంట్ టెస్టులు నిర్వహించడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఉమ్మడి రాష్ట్రంలో 1994లో వాటిని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఓట్లలెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి..

## రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు చీఫ్ బ్యూరో, మార్చి,2 పల్లె వెలుగు** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తియ్యేవరకు అత్యంత అప్రమత్తతతో లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కౌంటింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో విధులు కేటాయించిన ఓట్ల లెక్కింపు సిబ్బంది, టేబుల్ సూపర్ వైజర్లు, రోల్ ఇన్ చార్జ్ లు, పర్యవేక్షణ అధికారులతో జూమ్ కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్ లెక్కింపులో పూర్తి ఏకాగ్రతతో కౌంటింగ్ సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు తెరిచే సమయంలో, బండ్లింగ్ చేయుట, లెక్కించుట ప్రక్రియల నిర్వహణలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపరు, మొదటి ప్రాధాన్యత ఓటు, నమోదు విధానం ద్వారా జరుగుతున్న నేపద్యంలో ఓట్లలెక్కింపు చాలా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించి 456 పోలింగ్ బూత్ ల నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సుల్లో ఉన్న ఓట్లు లెక్కింపుకు 28 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ టేబుల్ కు కౌంటింగ్ సిబ్బందితో పాటు టేబుల్ సూపర్ వైజర్, రోల్ ఇన్ చార్జి, షిఫ్ట ఇన్ చార్జి లతోపాటు మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే శిక్షణా తరగతులు నిర్వహించుకున్నామని, దానికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈనెల 3వ తేదీన ఏలూరు సర్. సిఆర్



రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే ఓట్ల లెక్కింపు విధులకు షిఫ్టుల వారీ 700 మంది సిబ్బందిని నియమించామని సోమవారం ఉదయం షిఫ్టుకు కేటాయించిన సిబ్బంది ఉదయం 6.30 గంటల ఖచ్చితంగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు.

## 9వ రోజుకు చేరిన పి పి కుంట గుడిశ వాసుల రిలే నిరాహార దీక్షలు

### రెవిన్యూ అధికారులు ఇండ్ల పట్టాలపై నిర్దిష్ట హామీ ఇవ్వకపోతే జిల్లా వ్యాప్త ఉద్యమం గా మలుస్తాం.

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ హెచ్చరిక




**బద్వేల్ మార్చి 02 పల్లె వెలుగు** గోపవరం మండలం పి.పి కుంట వద్ద నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవిన్యూ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 9 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ప్రారంభించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ నిలువు నీడలేని పేదలు తన సంవత్సరం పైబడి ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా ఇక్కడ చిన్నపాటి గుడిసెలు రూములు వేసుకొని జీవనం సాగిస్తుంటే అలాంటివారికి గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని కనీసం ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఏడు రోజులుగా ఒక పూట భోజనం చేయకుండా దీక్ష పూనుకుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని దీక్షా శిబిరాల దగ్గరికి వచ్చి హామీ ఇవ్వకపోతే ఈ దీక్షలను ఆర్డీవో కార్యాలయం దగ్గరికి మార్చి 48 గంటల దీక్ష పునుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పి .ప్రభాకర్ మహిళా సమాఖ్య నాయకురాలు విజ యమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఖాదర్ బాషా, శాఖా కార్యదర్శి వెంకట య్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురయ్య లక్ష్మమ్మ కే . పెంచలయ్య పాల్గొ న్నార్ను




## ప్రజా పోరాటాలపై దృష్టి కేంద్రీకరించి ఉద్యమించాలి

**కొత్తపల్లి: పల్లె వెలుగు** ప్రజా పోరాటాల పై ద ృష్టి కేంద్రీకరించి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కన్వీనర్ పాతకోట లాజరెస్, విద్యార్థి సంఘం ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కన్వీనర్ డక్కా చిన్న కుమార్లు అన్నారు. శనివారం మండల




పరిధిలోని సంగమేశ్వరంలో ఎం సి పి ఐ(యు) నందికొట్కూరు డివిజన్ ఆవిరావే మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని గిరిజనుల సమస్యలైన భూమి కొరకు, భుక్తి కొరకు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు పోరాటాలు ఉద ృతం చేయాలనీ అన్నారు . గిరిజన సమస్యలు, ప్రజా సమస్యలపై అందరం ద ృష్టి సారించి ఉద్యమాలను ఉద ృతం చేస్తేనే పరిష్కారం లభిస్తుందన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే విధంగా క ృషి చేయాలన్నారు. తదనంతరం డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రధాన కార్యదర్శిగా పాతకోట మర్రి స్వామి, సహాయ కార్యదర్శిగా లింగాల శ్రీనివాసులు, ట్రెజరరీ గా ఆవుల సౌమ్య, డివిజన్ కమిటీ సభ్యులుగా బొల్లవరం మేరమ్మ, ఆవుల క ృష?, పెరుమాల స్వామిదాసులను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు లచ్చమ్మ, రాముడు, తిక్క స్వామి, డివిజన్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు

## పల్లెల్లో పట్టణాలలో వైసిపి నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వెల్లివిసిరిన అభిమానం.



**నందికొట్కూరు మార్చి 2 పల్లె వెలుగు** వైసిపి నేత మాజీ ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదివారం జన్మదిన వేడుకలు కావడంతో నియోజవర్గంలోని గ్రామాలలో నందికొట్కూరు పట్టణంలోని పలు వీధుల వెంట అభిమానులు వివిధ వినుత్న పద్ధతులలో ఓల్డ్ బి ఎస్ ఆర్ టీం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి భారీ చిన్న కటౌట్లతో, కేకులు కట్ చేసి తమ అభిమాన నేతపై ఉన్న అభిమానాన్ని అభిమానులు వివిధ రూపాలలో చాటుకున్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకల పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఎస్సీ సెల్ విభాగం తాలూకా అధ్యక్షులు మార్కెట్ రాజు ఆధ్వర్యంలో పట్టణంలోనే నిరాశ్రయుల వసతి గ ృహం నందు నిరాగ్యేలైన పేదలకు అల్పాహారం అందజేశారు. మారుతి నగర్ నందు వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, చరణ్ తేజ తదితరులు కేక్ కట్ చేసి తన అభిమాన నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పగిద్యాల మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి నేత మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి తన అనుచరులతో కలిసి భారీ కేక కట్ చేసి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష్మాపురం గ్రామం నందు వైఎస్ఆర్సిపి గ్రామ నాయకుడు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉస్మాన్ ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకల సందఠరేగా భారీ కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ తమ అభిమాన నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఉన్న అభిమానం చాటుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పాతకోట గ్రామంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల రమేష్ నాయుడు మరియు వారు అనుచరులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు భారీ కేకు ఏర్పాటు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ తమ అభిమాన నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో నియోజవర్గంలోని గ్రామాల్లో మరియు నందికొట్కూరు పట్టణంలోనే వివిధ వార్డులు నందు ఆయా వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు సేవా మరియు వివిధ రూపాలలో తమ అభిమాన నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీంతో పల్లెల్లో పట్టణంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఉన్న అభిమానం వెల్లువిరిసింది.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో అంగరంగ వైభవంగా జరిగిన ఫేర్వెల్ డే

**పల్లె వెలుగు గడివేముల** గడివేముల మండలంలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ డే అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమములో ముందుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వర రావు గారు మరియు పాఠశాల %ూ.ా% శ్రీ ఎం.బి.యన్. రాఘవేంద్రరావు గారు జ్యోతి ప్రజ్వలన చేశారు. మొదటగా ఫేర్వెల్ డే గురించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వర రావు గారు మాట్లాడుతూ స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్ లు జరుగుతుంటాయి. తమ చదువును పూర్తి చేసుకుని తోటి విద్యార్థులకు, టీచర్స్ కు, విద్యాసంస్థకు అందరికీ వీడ్కోలు చెప్పాల్సి వస్తుంది. ఈ సమావేశము చాలా ఉద్వేగ భరితంగా సాగుతుంది. ఎందుకంటే విద్యార్థులకు ఆ విద్యాసంస్థతో టీచర్స్ తో ఒక అనుబంధం ఏర్పడుతుంది. ఆ అనుబంధాన్ని విడిచి బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు విద్యార్థులు ఎంతగానో బాధపడుతుంటారు. ఆ జ్ఞాపకాలను నింపుకొని బయటకు అడుగుపెడుతున్న వారికి సాధారణంగా వీడ్కోలు పలుకుతుంటారు. వీడ్కోలు చెప్పడం అంటే సంతోషం, బాధ మిశ్రమ సందఠరే అని చెప్పుకోవాలి. ఒకే సమయంలో సంస్థను తమను విడిచి పోతున్నారని బాధ జీవితంలో ముందుకు సాగుతున్నామనే సంతోషం రెండు ఉద్వేగాలు కలుగుతాయి. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి జీవితంలో చాలా ఉన్నత స్థితిలో ఉంటారు. చదువును మాత్రమే కాకుండా సంస్కారాన్ని నేర్పించి ఇంతటి వాళ్ళను చేసింది ఉపాధ్యాయులే, పరీక్షల సమయం చాలా తక్కువ రోజులు ఉన్నాయి మీ ఉపాధ్యాయులు చెప్పినా సూచనలను పాటిస్తూ మీరు పరీక్షలను భాగరాసి మంచి ఉత్తీర?త సాధించాలని, సాధిస్తారని విద్యార్థులకు బరువెక్కిన గుండెతో ఎంతో బాధపడుతూ చెప్పారు. తరువాత పాఠశాల %ూ.ా% శ్రీ ఎం.బి.ఎన్. రాఘవేంద్ర రావు గారు మాట్లాడుతూ రాబోయే జీవితం సవాళ్లతో నిండి ఉంటుంది, అయితే మీరందరూ ఈ కష్టాలు, సవాళ్లతో పోరాడి నిలబడతారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పరిస్థితులు ఎలా ఉన్నా మీరు ద ృఢంగా ఉండండి జీవితంలో స్నేహితులను తెలివిగా ఎన్నుకోండి. మీ అన్ని పనులను చేసేటప్పుడు ఓపికగా ఉండండి, కష్టపడి పని చేయడానికి భయపడకండి కష్టపడి పని చేస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటారు. సాధించాలని పట్టుదల ఉంటే సాధ్యం కానిదంటూ లేదు, అని బాధపడుతూ







పదవ తరగతి విద్యార్థులకు చెప్పడం జరిగినది. తర్వాత కార్యక్రమమునకు వచ్చిన అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఫేర్వెల్ డే గురించి మాట్లాడడం జరిగింది. తర్వాత సాంస్క ృతిక కార్యక్రమములు ఆటపాటలతో సందడి చేశారు. ఉత్సాహంగా గడుపుతూ సినిమా పాటలకు స్టెప్పులేస్తూ ఆకట్టుకున్నారు. సాంప్రదాయ ఆధునిక వస్త్రాలంకరణతో ఆకర్షించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన న ృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ గీతాలకు విద్యార్థులు వేసిన న ృత్యాలకు తోటి విద్యార్థులు కేరింతలు కొడుతూ డాన్స్ చేస్తూ ఉత్సాహపరిచారు. ముఖ్యంగా ఫేర్వెల్ పార్టీలో ఉత్సాహంతో విద్యార్థులందరూ ఆటైనా పాటైనా సై ఏదైనా తమదైన ముద్ర ఉండాలని పాఠశాల గొప్పతనమును చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ ఫేర్వెల్ డే ను విజయవంతం చేసినందుకు పాఠశాల యాజమాన్యం శ్రీ ఎం. రామేశ్వర రావు గారు, శ్రీ ఎం.బి.ఎన్. రాఘవేంద్రరావు గారు అందరికీ క ృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొబేషనరీ ఎస్సైలకు నియామక ఉత్తర్వులు పంపిణీ -ఏలూరు రేంజ్ ఐజీ



**ఏలూరు, చీఫ్ బ్యూరో 02 మార్చి పల్లె వెలుగు** అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేసిన ప్రొబేషనరీ ఎస్సైలు ఈరోజు (02.03.2025) ఏలూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో ఐజీ శ్రీ జి.వి.జి. అశోక్ కుమార్, వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందఠరేగా, ఏలూరు రేంజ్ పరిధిలో ఎంపికైన ప్రొబేషనరీ ఎస్సైలకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందఠరేగా ఐజీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలోకి కొత్తగా చేరుతున్న అధికారులకు హ ృదయపూర్వక అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో నిఠరేయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, బాధితులకు న్యాయం, ముద్దాయిలకు శిక్షలు కల్పించేలా పని చేయాలని సూచించారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులను నిర్వర్తించాలని సూచించారు.

**ప్రొబేషనరీ ఎస్సైల నియామక వివరాలు:** ఈసారి ఏలూరు రేంజ్ పరిధిలో 100 మంది ప్రొబేషనరీ ఎస్సైలు (బి68బి మంది పురుషులు, బి32బి మంది మహిళలు) శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరికి ఆయా జిల్లాల్లో నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. జిల్లాల వారీగా ఎస్సైల నియామక వివరాలు: అల్లూరి సీతారామరాజు జిల్లా 0 కాకినాడ జిల్లా 02 బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ – ఈస్ట్ గోదావరి 1 పశ్చిమగోదావరి జిల్లా 01 ఏలూరు జిల్లా 01 క ృషా?జిల్లా 20 ఎన్.టి.ఆర్ జిల్లా 56 ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కొత్తగా నియమితులైన ఎస్సైలు పాల్గొన్నారు.



## డోన్ లో ఘనంగా సరోజినీ నాయుడు వర్ధంతి నివాళులు

### భారత కోకిల సరోజినీ నాయుడు స్వతంత్ర స్ఫూర్తి ఎనలేనిది



**పల్లె వెలుగు మార్చి 02** డోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీనాయుడు వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సరోజినీనాయుడు ఫిబ్రవరి 13,1879 జన్మించారని,భారత కోకిల గా ప్రసిద్ధి చెందిన ఈమె స్వాతంత్ర్యసమరయోధురాలు మరియు కవయిత్రి అన్నారు. సరోజినీదేవి మనభారతదేశపు తొలి మహిళా గవర్నరు. భారతదేశం పైన,భారతీయుల పట్ల ఆమెకున్న ప్రేమ, వాత్సల్యం ఆమె సొంత ఆరోగ్య విషయం కూడా మరచిపొయ్యే విధంగా చేశాయంటే ఆమె దేశభక్తిని, త్యాగనిరతిని మనం అర్థం చేసుకోవచ్చు. ఆసమయంలోనే ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, బ్రిటిషు పాలకులు భారతదేశాన్ని స్వంతంగా పాలించడం, భారతీయులను బానిసలుగా చేసి వారి ప్రాణాలు సైతం బలి తీసుకోవటం క్షమించరాని అపరాధం అంటూ ఆడపులిలా గర్జించింది. ఆమె ఉపన్యాసాలు, ఉద్వేగం సక్రమమైనవి కావనీ, ఇకపై అటువంటి ప్రచారం చెయ్య వద్దనీ, బ్రిటిష్ ప్రభుత్వం ఆమెపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చింది. తనకేరకమైన శిక్ష విధించినా యధార్థాన్ని ప్రచారం చేయక మాననని నిఠరేయంగా సమాధానం చెప్పింది సరోజినీ నాయుడు. ఒక భారత స్త్రీకి దేశంపై గల ప్రేమను, స్వాతంత్ర్య పోరాటాన్ని అర్థం చేసుకుని గాంధీజీ అభినందించారు. సరోజినీనాయుడు పై గల విశ్వాసంతో, ఉద్యమనాయకత్వం ఆమెకు అప్పగించారు. చనిపోయే వరకు దేశ ప్రజల భవిష్యత్తు ను గురించి బ్రిటిష్ వారి ఘోర పరిపాలన గురించి రచనలు చేస్తూనే ఉంది. కావున ప్రతి మహిళ అమెను ఆదర్శంగా తీసుకొని మన దేశానికి సేవ చెయ్యాలని మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడలలో నడుద్దామని ఈ సందఠరేగా వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.

## రేవంత్ రెడ్డికి ఇష్టమని పూరీ, ఖీమా చేశాను: పాత ఇంటి ఓనర్ పార్వతమ్మ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు వనపర్తిలో పర్యటించారు. ఈ సందఠరేగా, తన బాల్యంలో వనపర్తిలో అద్దెకున్న ఇంటి ఓనర్ పార్వతమ్మను కలిశారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తన ఇంటికి రావడం పట్ల పార్వతమ్మ ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈ సందఠరేగా ఆమెను మీడియా పలకరించింది. ఇన్నేళ్లు గడిచినా తనను గుర్తుపెట్టుకుని సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తన ఇంటికి రావడం ఎంతో సంతోషంగా ఉందని పార్వతమ్మ చెప్పారు. తమ ఇంట్లో అద్దెకుంటున్న సమయంలో రేవంత్ రెడ్డి తనను పార్వతక్కా అని ఎంతో ఆప్యాయంగా పిలిచేవాడని ఆమె గుర్తుచేసుకున్నారు. ఇవాళ కూడా అదే ప్రేమతో పార్వతక్కా అని దగ్గరికి తీసుకున్నాడని తెలిపారు. తమ ఇంట్లో అందరినీ పేరుపేరునా పలకరించాడని తెలిపారు. ఇక రేవంత్ రెడ్డికి ఇష్టమైన పూరీ, ఖీమా చేసి పెట్టానని, తిన్నాడని ఆమె వెల్లడించారు. వనపర్తి నుంచి ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ, ఇప్పటికీ నన్ను గుర్తుంచుకుని నా ఇంటికి రావడం రేవంత్ రెడ్డి గొప్ప మనసుకు నిదర్శనం అని పార్వతమ్మ వివరించారు. ఏదేమైనా వనపర్తిలో నా తమ్ముడు రేవంత్ నన్నొక సెలబ్రిటీ చేశాడు అంటూ ఆమె పొంగిపోయారు.

ఇక, సీఎం రేవంత్ రెడ్డి కూడా పార్వతమ్మ ఇంటికి వెళ్లడంపై సోషల్ మీడియాలో స్పందించారు. అక్షరాలతో రాయలేని ఆనందం... మాటలతో చెప్పలేని మధుర జ్ఞాపకం... అక్కతో ఈ తమ్ముడి అనుబంధం అంటూ కవితాత్మకంగా అభివరి?ంచారు. అంతేకాదు, తన పర్యటన వీడియోను కూడా పంచుకున్నారు.

# 'ప్రైవేటు' విద్యార్థులకూ తల్లికి వందనం







**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి**

**మహిళల ఆర్థిక అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కుట్టు శిక్షణలు**

**శిక్షణ అనంతరం కుట్టు మిషన్ల పంపిణీ**

**త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభం : మంత్రి సవిత**

**జాబ్ మేళాకు విశేష స్పందన**

పెనుకొండ (అనంతపురం ))చీఫ్ బ్యూరో మార్చి 2 పల్లె వెలుగు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ చదువుకున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింపజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్షమందికి పైగా మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందజేయనున్నామని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభించనున్నామన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. మహిళల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం హక్కు కల్పించారని, మహిళా యూనివర్శిటీని కూడా స్థాపించారని గుర్తు చేశారు. రాజ్యాధికారంలోనూ భాగస్వామ్యం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు అన్నింటా మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళల పేరునే ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నారన్నారు. సంపద స ృష్టిలోనూ ప్రాధాన్యమిస్తూ, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటులోనూ మహిళలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో సీఎం చంద్రబాబునాయు పాలన సాగిస్తున్నారన్నారు.

**విద్యార్థులందరికీ 'తల్లికి వందనం'** ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ చదుకున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇంట్లో ఎంతి మంది విద్యార్థులుంటే అందరికీ ఈ పథకం కింద ఏటా రూ.15 వేలు అందజేస్తామన్నారు. రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మందికిపైగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. శిక్షణ అనంతరం కుట్టు మిషన్ కూడా అందజేయబోతున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా నెరవేర్చబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. మహిళల ఆర్థిక అభ్యున్నతితో సమాజానికి మేలు మహిళలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తే ఆయా కుటుంబాలతో పాటు సమాజం కూడా మరింత అభివ ృద్ధి చెందుతుందని మంత్రి సవిత తెలిపారు. పురుషుల ఆదాయంతో పాటు మహిళలు సంపాదిస్తే ఆ కుటుంబాలు ఎంతో ఉన్నతి స్థితికి చేరుకుంటాయన్నారు. టైలర్స్ కావాలంటూ ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, గార్మెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన వారికి రూ.13 వేలకు పైగా వేతనంతో పాటు ఇంటెన్సివ్ లు కూడా ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో పలు చోట్ల ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించే ఆలోచన ఉందన్నారు.

**జాబ్ మేళాకు విశేష స్పందన**ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నిర్దేశించిన సమయానికి ముందే మహిళలు, యువకులు మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలతో పాటు యువకులు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్నందరికీ ఉచిత భోజన వసతి సదుపాయాలను మంత్రి సవిత కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కర్ణాటక జల చౌర్యం పై స్పందించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

**...అనుమతి లేకుండా తుంగభద్ర దిగువ కాలువ ద్వారా కర్నూలు వచ్చే నీటిని కరా?టక లోని ఎర్ర గుడి రిజర్వాయర్ కి మళ్లించడం పై మండిపడ్డ ఎం.పి**

**...నీటి దోపిడీ ని అరికట్టాలని అధికారులను ఆదేశించిన ఎం.పి**



కర్నూలు పల్లె వెలుగు ..తుంగభద్ర దిగువ కాలువ నుంచి కర్నూలుకు వస్తున్న నీటిని కరా?టకాలోని ఎర్రగుడి రిజర్వాయర్ కు మళ్లించడం పై ఎం.పి బస్తిపాటి నాగరాజు స్పందించారు..జల చౌర్యం పై టీ.బీ బోర్డు అధికారులతో ఆయన మాట్లాడారు.. అనుమతి లేకుండా కర్నూలు కి వచ్చే నీటిని పైపుల ద్వారా ఎలా మళ్లిస్తారాన్నారు..బళ్లారి రూరల్ ఎం.ఎల్.ఏ నాగేంద్ర చెబితే , అక్కడి అధికారులు నీటిని పైపుల ద్వారా దోపిడీ చేయడం ఏంటని మండిపడ్డారు.. నీటిని మళ్లించడం ద్వారా తమకు వేసవిలో తాగు నీటి సమస్య వస్తుందని, ఆ సమస్యను ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు..నీటి చౌర్యాన్ని అరికట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, ప్రస్తుతం నీటి మళ్లింపు నిలిపివేశారన్నారు... ఇక మరో సారి తమ నీటిని దోపిడీ చేయాలని భావిస్తే అక్కడి అధికారులు, నాయకులు తీవ్ర పరిణామాలు ఎదరుకోవాల్సి వస్తుందని హెచ్చరించిన ఎం.పి నాగరాజు..నీటి మళ్లింపు పై కర్నూలు వాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి కి ఘన సన్మానం




ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 2 2-3-2025 తేదీన ఉదయం 11:00 గంటలకు ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల %d% వయోవ ృద్ధుల సేవా సొసైటీ మరియు " సీనియర్ బిజెపి నాయకుడు వై.చలపతిరావుఆధ్వర్యంలో" జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యుడు గా ఎంపికైన " డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి సార్ గారికి" పూలమాల వేసి ,శాలువా కప్పి, ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందరరేగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రికి అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలపడం జరిగింది .అలాగే దివ్యాంగులకు ఎవరైనా ఆరోగ్యం బాగాలేదంటే ఉచితంగా ఓపీలు చూసి మందులు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, బీజేపీ సీనియర్ నాయకుడు చలపతిరావు, డిస్కో రమణ , 25వ టిడిపి ఇన్చార్జ్ షేక్ ఖాదర్ వలీ గారు, నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చంద్రబాబు , పాల్గొన్నారు.

# త్రాగునీటిలో కలుషితం లేదు








**నీటి నమూనాల పరీక్ష అనంతరమే త్రాగునీటి సరఫరా**

**-ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

ఆత్మకూరు . మార్చి 02 .పల్లె వెలుగు ఆత్మకూరు పట్టణంలోని త్రాగునీటి సరఫరాలో ఎలాంటి కలుషితం లేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని నీలితొట్టివీధి, గొల్లపేట వీధుల్లో కలెక్టర్ తనిఖీ చేసి అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో కొళాయిల ద్వారా సరఫరా అయ్యే త్రాగునీటిలో ఎలాంటి కలుషితం లేనట్లు ల్యాబ్ రిపోర్టులు వెల్లడించాయన్నారు. త్రాగునీటి పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి అన్ని పారామీటర్లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నీరు కలుషితం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రోగులను పరామర్శిస్తూ వైద్య సిబ్బంది 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మరణించిన వ్యక్తులు ఇతర అనారోగ్య కారణాలవల్ల మ ృతి చెందారే తప్ప కలుషిత నీటి వల్ల కాదని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వండి... సీఐ వంశీధర్.



రుద్రవరం ప్రతినిధి మార్చి 2 పల్లె వెలుగు గ్రామాలలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సిరివెళ్ల సిఐ వంశీధర్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామునరుద్రవరం మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందరరేగా సీఐ వంశీధర్ మాట్లాడుతూనేరచరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితుల ఇల్లు, కల్లాల లో తనిఖీలు నిర్వహించామన్నారు. అలాగే సరైన ధ్రువపత్రాలు నంబర్ ప్లేట్లు లేని 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. కార్డెన్ సర్చ్ లో ఎస్సై చిన్న పీరయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ రామకృష్ణ పరమహంస 190 జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 2 శ్రీ రామక ృష? పరమహంస 190 జయంతి సందరరేగా శ్రీ రామక ృష? సేవా సమితి, కామనూరు నందు ఘనంగా నిర్వహించ బడ్డాయి. భగవాన్ శ్రీ రామక ృష?ల వారు 1836 సంవత్సరంలో పశ్చిమ బెంగాల్, హుగ్లీ జిల్లాలోని కామార్పుకూరు అనే చిన్నగ్రామం లో జన్మించారు. ఆధ్యాత్మిక భావావేశం, తీవ్రమైన భక్తి భావన అనేవి మామూలు వారిలో కన్నా, శ్రీ రామక ృష?లలో భిన్నంగా వ్యక్తమయ్యాయి. కలకత్తాకు సమీపంలో దక్షిణేశ్వర్ కాళికాలయంలో పూజారిగా చేరి, తన ఆధ్యాత్మిక సాధనలను మరింత పెంపొందించుకొన్నారు. ఎంతో మంది యువతీ యువకులు, గ ృహస్థులు ఆయన బోధనలకు ఆకర్షితులయ్యి, తమ ఆధ్యాత్మిక జీవితంలో పురోగతిని సాధించారు. శ్రీ రామక ృష?లు తమ ఆధ్యాత్మిక శక్తిని అంతటిని తమ శిష్యులైన స్వామి వివేకానందులు మరియు ఇతర శిష్యులకు ధార పోసి 1886 లో సమాధి చెందారు. శ్రీ రామక ృష?ల సతీమణి మరియు జగజ్జనని అయిన శ్రీ శారదా మాత ఆశీస్సులతో వారి శిష్యులు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో మఠంలను స్థాపించి ఎంతో మందిని ఆధ్యాత్మిక ఉత్తేజితులను చేసి వారి దుఃఖాలను నివారింపచేస్తూ వచ్చారు.

కామనూరు గ్రామము నందు కూడా సమితి నిర్వాహకులు మరియు భక్తులు అందరు కూడా స్వామి వారి పూరేగింపు, పూజ, జప ధ్యానములు, భజనలు, ప్రసాద వితరణలో పాల్గొని, వక్తల ద్వారా శ్రీ రామక ృష?ల బోధనలను విని ఎంతో స్ఫూర్తి పొందారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శ్రీ రాఘవ రెడ్డి గారు, డాక్టర్ లక్ష్మి నర్సయ్య గారు, శివనాగి రెడ్డి గారు మరియు కమిటీ సభ్యులు , శ్రీక ృషా?రెడ్డి(స్వామి) తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలే రోటరీ క్లబ్ సేవలు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి





## మహిళలకు కుట్టు మిషన్ అందజేసిన రోటరీ క్లబ్ సీనియర్ బ్యాంకు సుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 2 పల్లె వెలుగు** సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందుందని రోటరీ సేవా కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవలు అమోఘమని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృషా?రెడ్డి అన్నారు. ఆదివారం రోటరీ క్లబ్ సాధారణ సమావేశం పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ భవనం నందు రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృషా?రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి రత్నరాజు పర్యవేక్షణలో రోటరీ క్లబ్ ప్రార్థన గీతంతో ప్రారంభమైంది .ఈ సందరరేగా అధ్యక్షులు రామకృషా?రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సమాజ సేవలో ముందుందని ఆయన అన్నారు. ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం రాబోయే నెలలో రోటరీ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలు మెడికల్ క్యాంపు తదితర అంశాలను గురించి సభ్యులకు తెలిపారు రోటరీ సీనియర్లు విశ్రాంతి అధ్యాపకులు శివ శంకర్ రెడ్డి, అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి బ్యాంకు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, న్యాయవాది సుబ్బారెడ్డి పోలేపల్లి సత్యనారాయణ భైసాని రవి ప్రకాష్ మాటీవీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందరరేగా రోటరీ క్లబ్ సీనియర్లు విశ్రాంతి బ్యాంకు సుబ్బారెడ్డి, ఆచారి కాలనీకి చెందిన వెంకట రమణమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద 10 వేల రూపాయలు విలువచేసే ఉషా కుట్టు మిషన్ రోటరీ క్లబ్ సభ్యుల అందరి సమక్షంలో కుట్టు మిషన్ రమణమ్మకు అందజేశారు. ఈ సందరరేగా వెంకట రమణమ్మ తమ కుటుంబానికి ఉపాధి కల్పించి కుట్టు మిషన్ అందజేసిన బ్యాంకు సుబ్బారెడ్డికి రోటరీ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# శిష్యుణి అభినందించిన గురువు



**మైదుకూరు పల్లె వెలుగు మార్చి 2** తాను విద్యను బోధించిన శిష్యుడు, మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ను, గురువు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి శాలువతో సత్కరించి, అభినందించి, ఆశీర్వదించారు. ఇటీవల పుట్టా సుధాకర్ యాదవ్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించి, తన నిజాయితీని, నిబద్ధతను చాటుకున్నారు. సుధాకర్ మాట్లాడుతూ,"నేను తప్పు చేయను మీరు చేయవద్దు"అంటూ అధికారులను సున్నితంగా హెచ్చరించారు. మైదుకూరు నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకముతో తనను గెలిపించారని, అందరూ నిజాయితీగా పని చేసి, నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసి ,మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించననీ, అవినీతి నిరోధక శాఖకు తాను ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. కూటమి ప్రభుత్వము ఏర్పడిన తర్వాత ఏ ఎమ్మెల్యే చేయని సాహసోపేతమైన వ్యాఖ్యలు బహిరంగంగా మీడియా ద్వారా ప్రకటించినందుకు సుధాకర్ యాదవ్ ను విద్య నేర్పిన గురువు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ ,డాక్టర్, గానుగపెంట హనుమంతరావు సత్కరించి, అభినందించి ,ఆశీర్వదించారు.

# "పదిలో మెరిసేదెల- విజయానికి క్రమశిక్షణే కుదేలవు"

**పల్లె వెలుగు అగ్రికల్చర్ రిపోర్టర్ మార్చి 2:-**

"ముందుంది పరీక్షా కాలం – ఒత్తిడిని అదిగమిస్తేనే అనుకున్నది సాధిస్తారు" తెలుగు రాష్ట్రాలలో త్వరలో ప్రారంభం కానున్న పదవతరగతి పరీక్షలు . విద్యార్థి దశలో కీలకమైన ఘట్టం. విద్యార్థులు మొదటి సారిగా రాసే బోర్డు ఎగ్జామ్ ఈ పరీక్షలు, విద్యార్థుల భవిష్యత్తును నిర?యించే దశగా కూడా వీటిని పరిగణించవచ్చు ,ఈ దశలో చాలా మంది విద్యార్థులు ఒత్తిడికి లోనై ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి ఆందోళన చెందుతుంటారు, సరైన క్రమశిక్షణ, ఏకాగ్రతతో, ప్రణాళిక బద్ధంగా చదివితే విద్యార్థులు మంచి ఫలితాలను పొందవచ్చు .

**పరీక్షలకు సిద్ధం అవ్వాల్సిన విధానం:**

**సమయ పాలన:** ప్రతిరోజు చదువుకోవడానికి ఒక సమయ పట్టిక రూపొందించుకోవడం , ముఖ్యమైన పాఠాలకు ఎక్కువ సమయం కేటాయించి ప్రతీ విషయం సమగ్రంగా చదవాలి, చదివే సమయంలో చిన్న చిన్న విరామాలు తీసుకోవడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందడం, పరీక్షా సమయంలో సెల్ ఫోన్, టీవీ, కంప్యూటర్ వంటి వాటి వైపు దృష్టి మరల్చకుండా చూసుకోవాలి.

**సిలబస్ పై పూర్తి అవగహన:**

పరీక్షల ముందు సిలబస్ ను పూర్తిగా అధ్యయనం చేయాలి, ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి, గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలను పరిశీలించి తరువాత వచ్చే ప్రశ్నలను అంచనా వేసుకోవాలి

**ఆరోగ్యకరమైన జీవనశైలి:** సమయానుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఉదయాన్నే యోగ, వ్యాయామ వంటివి చేయడం మానసిక , ప్రతీ రోజు కనీసం 6–8 గంటలు నిద్రపోవడం వంటివి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి ఒత్తిడిని తగ్గిస్తాయి..

**నోట్స్ తయారి రివిజన్:** స్వతహాగా ముఖ్యమైన అంశాలపై చిన్న నోట్స్ తయారు చేసుకోవడం చదవడాన్ని మరింత సులభతరం చేస్తుంది, చివరి నిమిషం వరకు కొత్త విషయాలు చదవకుండా రివిజన్ పై దృష్టి పెట్టాలి..

**పరీక్షా సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలు :**

ప్రశాంతంగా వుండండి: సరైన సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవడం, పరీక్షా హాలులో ఆత్మవిశ్వాసంతో వుండడం,ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి, ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర?యించుకోవాలి సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవడం : మొదట సులభమైన ప్రశ్నలకు సమాధానం రాయడం ద్వారా సమయాన్ని పొదుపు చేసుకోవాలి, హడావుడిగా కాకుండా ప్రశాంతంగా రాయడం వల్ల తప్పులను తగ్గించుకోవచ్చు చేతి రాత, ప్రదర్శన: మూల్యాంకన చేసే వారికి చిరాకు తెప్పించకుండా ఉండాలి అన్నా, మీకు మంచి మార్కులు రావాలన్న చేతి రాతే కీలకం, మీరు రాసేది స్పష్టంగా, అర్థమయ్యే విధంగా ఉండాలి, ముఖ్యమైన విషయాలను హైలెట్ చేయటం, శీర్షికలు, ఉపశీర్షకలు పెట్టడం, కొట్టివేతలు, తప్పులు లేకుండా చూసుకోవడం వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి సమాధానాల:–పునఃపరిశీలన : సమయం మిగిలివుంటే సమాధానాలను మళ్ళీ చదివి తప్పులను సరిదిద్దుకోవాలి , హడావుడి చేయకుండా ప్రశాంతంగా రాయడం ఎంతో ముఖ్యం.. పరీక్షల అనంతరం ఫలితాల గురించి ఆందోళన చెందకుండా ఎం నేర్చుకున్నాం అన్న దానిపై దృష్టి పెట్టాలి, అలాగే ఇష్టమైన ఆటలు ఆడటం, నచ్చిన ప్రదేశాలకు వెళ్లడం, విశ్రాంతి తీసుకోవడం ఎంతైనా మంచిది..మీ ఆసక్తిని బలాన్ని గుర్తించి తర్వాత ఏ కోర్సు చేయాలో మీ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవడం ఎంతో అవసరం.. పదవ తరగతి పరీక్షలు జీవితంలో ఒక భాగం



మాత్రమే కానీ అవి అంతిమ లక్ష్యం కాదు, కేవలం మార్గుల కోసమే కాకుండా నీ మీద నీకు నమ్మకాన్ని కలిగించేలా భవిష్యత్లో నిన్ను ఉన్నతంగా నిలిపేలా నీ ప్రయత్నము ఉండాలి, సరైన ప్రణాళిక, ధైర్యం మరియు సమయ పాలనలతో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందవచ్చు.. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నించు, అనుకున్నది సాధించు అభ్యాసమే ఆయుధం, ఆత్మవిశ్వాసమే విజయ రహస్యం.

జి.అజయ్ కుమార్ వ్యక్తిత్వ వికాస నిపుణులు..

## పేద మధ్యతరగతి ప్రజల ఆకాంక్ష నెరవేర్చే విధంగా వార్షిక బడ్జెట్.

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు మార్చి 2 పల్లె వెలుగు** రాష్ట్రంలోని పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజల ఆకాంక్షన నెరవేర్చ విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025 26 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు.. ఆదివారం అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మండ్రా శివానంద రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య వార్షిక బడ్జెట్ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పేద మధ్యతరగతి అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష నెరవేర్చే విధంగా రూపకల్పన చేసి ప్రవేశపెట్టడంతో అన్ని వర్గాల ప్రజలు మేధావులు సంతృప్తి వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన విధ్వంస పాలనతో నేడు రాష్ట్రం 20 సంవత్సరాల వెనుక పడుతానానికి గురైందని ఆరోపించారు. నాటి విధ్వాస పాలన నేడు ప్రజల ఆశీర్వాదంతో సమర్థుడైన ఎన్డీఏ కూటమిన్ నాయకత్వంలో సీఎం చంద్రబాబు పాలన పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చే విధంగా సంక్షేమం అభివృద్ధి మరువకుండా అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతృప్తికరంగా ఉందని గర్వపడుతున్నామన్నారు.

# నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ







**-అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**-రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో విస్తృతంగా దాడులు**

**-సరైన దృవపత్రాలు లేని సుమారు 35 వాహనాలు 10 క్వాటర్ బాటిల్లు సీజ్**

**నంద్యాల క్రైమ్ . మార్చి 02 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా ఇంఛార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పర్యవేక్షణలో నేర నివారణ,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలోని అన్నీ సబ్ డివిజన్ లలో రాచర్ల,కొలిమిగుండ్ల,సంజామల ,రుద్రవరం,పాణ్యం, బ్రాహ్మణకోట్కూర్ మొదలగు పోలీసు స్టేషన్ పరిదిలలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సంధరరేగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అదికారులు ఆధ్వర్యంలో పైన తెల్పిన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారివారి పోలీసు స్టేషన్ టీం సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి నేడు తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందరరేగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లాలో సరైన దృవపత్రాలు లేని సుమారు 34 మోటార్ సైకిలను, 01 ఆటో , 10 క్వాటర్ బాటిల్లనులి స్వాదినం చేసుకోవడం జరిగింది.ఈ సందరరేగా పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ చేసిన గ్రామాలలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కోన్నారు.ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## రైతాంగసమస్యలపై నంద్యాల తహసీల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

### రైతులు పండించిన అన్ని పంటలను మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి.




**బేతంచెర్ల మార్చి 2 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామంలో సీనియర్ రైతు సంఘం నాయకులు ఎన్. కిష్టన్న అధ్యక్షతన రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం మండల కార్యదర్శి పి. రామమోహన్ హాజరై మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలన్నింటినీ, రాష్ట్ర ప్రభుత్వమే సరైన మద్దతుధరలతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అన్ని పంటలకు సి2ం50% ప్రకారం పార్లమెంట్లో మద్దతు ధర అమలు చట్టం చేయాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణ మాఫీ చేయాలని, గత సంవత్సరం మాదిరిగానే మిర్చి, పొగాకు, ఇతరాత్ర పంటలన్నింటిని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిప్రభుత్వమే కొనాలని అన్నారు, రైతాంగ సమస్యలపై 5 వతేది బుధవారం నాడు నంద్యాల తహసీల్దార్ కార్యాలయము దగ్గర జరిగే ధర్నాలో రైతులందరు పాల్గొని జయ ప్రధం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంకు కృషా?రెడ్డి వై.మోహన్ రెడ్డి,ఎ.తిమ్మారెడ్డి,కె. ఈశ్వరయ్య, అనీల్, కె.చిన్న బాల,బాషా ఎర్ర బాషా,తదితర రైతులు పాల్గొన్నారు.




## పవన్ కళ్యాణ్ విమర్శించిన దువ్వాడ శ్రీనివాస్ పై మల్లయ్య ధ్వజం..

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 2 పల్లె వెలుగు** వైసీపీ నేతలు విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు ఇసుక గురించి మాట్లాడుతున్నారని భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరత వల్ల ఎక్కడ ఇబ్బందులు పడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ యదేచ్ఛగా జరిగిందని విమర్శించారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఒక లారీ ఇసుక లక్ష రూపాయలు, ట్రాక్టర్ ఇసుక 12 వేల రూపాయలు అమ్మిన రోజులు లేవా అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వాన్ని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇక అభివృద్ధి విషయానికొస్తే ప్రతి గ్రామానికి సి.సి రోడ్లను నిర్మించడం జరిగిందని.. అభివృద్ధి ఇంత కళ్ళకు కట్టినట్టు కనిపిస్తూ ఉంటే ఎలా విమర్శలు చేస్తారని మల్లయ్య ప్రశ్నించారు. దువ్వాడ శ్రీనివాస్ (శృంగారపు శ్రీనివాస్) పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని పోసాని కృష?మురళి కి పట్టిన గతే పడుతుందని పోసాని కృష?మురళి కి పట్టిన గతే మీకు పడుతుందని మైలేరి మల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేవాంజనేయులు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# సీనియర్ పాత్రికేయుడు నరేష్ యాదవ్ మృతి బాధాకరం.

## ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన ఏపీడబ్ల్యూజేఎఫ్

**కర్నూలు పల్లె వెలుగు** సీనియర్ పాత్రికేయుడు నరేష్ యాదవ్ (49) ఆదివారం గుండెపోటుతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం పట్ల ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్ ,జిల్లా కన్వీనర్ నాగేంద్ర,నగర గౌరవాధ్యక్షులు శివకుమార్,నగర అధ్యక్షుడు శివశంకర్,నగర ప్రధాన కార్యదర్శి ఎర్రమల ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ ఒక ప్రకటన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన నరేష్ యాదవ్ 1995 నుండి వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు 1995లో ధర్మపీఠం వారం పత్రికలో మొదట విలేఖరిగా పనిచేశారు అటు తరువాత ఆంధ్రప్రభ, సూర్య పత్రికలో పనిచేశారు ప్రస్తుతం ఆయన సూర్య బెల్ట్ పత్రికను స్థాపించి ఆ పత్రికకు ఎడిటర్ గా పనిచేస్తున్నారు. గత వారం రోజుల క్రితం ఆయనకు గుండెపోటు రావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స కోసం తరలించగా దాదాపు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పది రోజులు చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మృతి చెందారు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ప్రస్తుతం కుమారులు బిటెక్ చదువుతున్నారు. పాత్రికేయ మిత్రుడు మరణ వార్త ఏపిడబ్ల్యూజే నాయకులను కలిచివేసింది జర్నలిస్ట్ లు విధి నిర్వహణలో చాలామంది గుండెపోతుతోమృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ కుటుంబ సంక్షేమ నిధిని ప్రవేశపెట్టాలని ఇలాంటి ఘటనలు జరిగితే నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నరేష్ యాదవ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.. పాత్రికేయ మిత్రుని కుటుంబానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని తెలిపారు.

**ధన్యవాదములతో....!** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ . కర్నూలు



## ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రాయసం రత్నస్వామి కన్నుమూత



**పల్లె వెలుగు వెలుగోడు :** గ్రామ నివాసి ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రాయసం రత్నస్వామి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన స్వగృహంలో వయోభారంతో కన్నుమూశారు వెలుగోడు లోని అనేక విద్యాసంస్థలకు సారథ్యం వహించారు ప్రముఖంగా డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల ఉర్దూ కళాశాల మరియు సర్దార్ పటేల్ ఐటిఐ స్థాపనలో ఆయన సేవలు మరువలేనివి సుదీరకాలము కళాశాలకు ప్రిన్సిపాల్ గా కరస్పాండెంట్ గా సేవలను అందించారు వెలుగోడు ప్రాంతంలో అశేష విద్యావ్యాప్తికి దోహదపడ్డారు ఆయన మృతికి గ్రామస్తులు విద్యార్థులు అధ్యాపకులు ఉపాధ్యాయులు శ్రద్ధాంజలి ఘటించారు రాష్ట్రవ్యాప్తంగా సమాజ సేవలు మరియు వృద్ధులకు ఓల్డేజ్ హోమ్ లు స్థాపించి అనేక అనన్య సేవలు ఆయన అందించడం జరిగింది

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీలేఖ పాడె మోసిన కర్నూలు జిల్లా విద్యాధికారి



**కర్నూలు పల్లె వెలుగు...** సీ. బెలగల్ మండల పరిధిలోని పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక శ్రీలేఖ మృతి చెందింది. ఫిబ్రవరి 28వ తేదీన పోలకల్ పాఠశాల మైదానంలో వున్న చెట్టు ఈదురు గాలులకు మీద పడటం తో తీవ్రగాయాల పాలయ్యింది. హుటాహుటిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించింది. ప్రమాదం జరిగిన రోజు నుండి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా డిఇఓ తో పాటు మండల విద్య శాఖ అధికారి ఆదమ్ బాషా గారు , హెడ్మాస్టర్ అసోసియేషన్ , ఆ పోలకల్ హెడ్మాస్టర్ మరియు టీచర్స్ అవిరామంగా కృషి చేశారు. డీఈఓ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడమే కాకుండా మండల విద్యాధికారులు అక్కడే వుంచి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. ఆదివారం ఉదయం శ్రీలేఖ తుదిశ్వాస వదలడంతో జిల్లా విద్యాధికారి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. బాధను దిగమింగి పోస్టుమార్టం వద్ద తనే దగ్గర వుండి బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. మేమున్నామంటూ భరోసాను కుటుంబ సభ్యులకు అందించారు. స్వగ్రామం గోనెగండ్ల మండలపరిధిలోని పెద్దనెలటూరుకు వెళ్లిన జిల్లా విద్యాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోసి నివాళులు అర్పించారు. వెంటనే అంత్యక్రియలకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం - 2025.







**అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలు.**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో 2 వ రోజు కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాలు**

**మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం...**

**కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**కర్నూలు పల్లె వెలుగు** . . మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు.మహిళ ల భద్రత ,హక్కులు సాధికారతపై అవగాహన కార్యమాలు చేపట్టారు మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలని తెలిపారు.పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ చీఫ్ బ్యూరో మార్చి 2 పల్లె వెలుగు..** శాసనమండలి మాజీ సభ్యుడు, వై.బీ.రాజేంద్రప్రసాద్ కుమార్తె డాక్టర్ స్నేహలత నిచ్చితార్ధ వేడుక లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి. రాష్ట్ర గనులు ఎక్సజ్ శాఖ మంత్రి కొల్లు.రవీంద్ర పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు టిడిపి పార్టీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సర్వం సిద్ధం









## ఓట్ల లెక్కింపు కోసం 28 టేబుల్స్ ఏర్పాటు

## సిబ్బందికి కౌంటింగ్ పై సమగ్ర శిక్షణ

**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి2: పల్లె వెలుగు** తూర్పు ,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ సెల్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కౌంటింగ్ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. కౌంటింగ్ లో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. కలెక్టరేట్లో మొదటి విడత శిక్షణ అందించగా ,పూర్తి అవగాహన కలిగించేందుకు రెండో విడతగా కౌంటింగ్ హాల్లో ప్రాక్టికల్ గా శిక్షణ అందించామన్నారు. ఈ నెల 3వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి2,18,902 ఓట్లు పోలయాన్నారు. ఈ ఓట్ల లెక్కింపు 2,3 రోజులు సమయం పట్టవచ్చు అన్నారు. అందుకు గాను ఓట్ల లెక్కింపు కోసం మూడు షిఫ్ట్ ల్లో 700 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఓట్ల లెక్కింపు కోసం 28 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు.సుమారు 17 రౌండ్ల లో కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామన్నారు.పూర్తి భద్రత ఏర్పాట్లు మధ్య కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి కౌంటింగ్ సిబ్బందికి డ్యూటీ పాసులు అందించామని, అదేవిధంగా ఏజెంట్లకు ఐడీ కార్డులు జారీ చేశామన్నారు. పాస్ లేనిదే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించబడదన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ లు అనుమతించబడవని, బయటే ఉంచుకోవాల్సి వస్తుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద నిర్వహించబడుతుందన్నారు..తొలుత కౌంటింగ్ హాల్లో ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించారు. సోమవారం నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియకు చేయవలసిన అన్ని ఏర్పాట్లపై మరో మారు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్య వరకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఏపీఈపీడీసీఎల్ ఎస్ ఈ సాల్మాన్ రాజు ను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్ర రావు,డి ఆర్ ఓ వి. విశ్వేశ్వరరావు,ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్,డి ఎస్ పి శ్రావణ కుమార్,జడ్పీ సీఈవో కె.సుబ్బారావు,డి ఆర్ డి ఎ పిడి అర్.విజయరాజు,సివిల్ సప్లైస్ డియం శ్రీలక్ష్మి,ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మాన్ రాజుఉన్నారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని జి. శ్రీలేఖ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**కర్నూలు పల్లె వెలుగు.. ....** కర్నూలు, మార్చి 02: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని జి. శ్రీలేఖ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రకటించిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.. సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ పై చెట్టు విరిగి పడడంతో గాయాల పాలు కాగా వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో చేర్పించి, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, అయితే దురదృష్ట వశాత్తూ విద్యార్థిని శ్రీలేఖ ఆదివారం ఉదయం మృతి చెందిందని కలెక్టర్ తెలిపారు..ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన విద్యార్థిని జి. శ్రీలేఖ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థిని జి. శ్రీలేఖ మృతి దురదృష్టకరం అని కలెక్టర్ తన విచారాన్ని వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.. భవిష్యత్తులో పాఠశాలల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు.



## అబ్బ గోపాల్ రెడ్డిని పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు అబ్బ గోపాల్ రెడ్డి నానమ్మ గారు ఇటీవల పరమపదించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుమారులైన మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, మనుమలు గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రారెడ్డి లకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య. ఈ సందర్భంగా 100 సంవత్సరాలకు పైగా గొప్పగా జీవించిన అమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### జీడి సంతోష్ కు ఘన నివాళులు

అనారోగ్యంతో ఈరోజు మరణించిన తన స్నేహితుడు జీడి సంతోష్ పార్థివదేహాన్ని సందర్శించి ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఘన నివాళులు అర్పించి విచారం వ్యక్తం చేశారు. సంతోష్ కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ ప్రముఖులు ఆరే సమ్మయ్య, పురంశెట్టి సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు చంద్రబాబు మరో గుడ్ న్యూస్

**8 నుంచి కుట్టు శిక్షణా కేంద్రాలు ప్రారంభం**

**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోనూ...**

**నిషా?తుల ఆధ్వర్యంలో**

**90 రోజుల పాటు టైలరింగ్ లో శిక్షణ**

**బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక**

**శిక్షణ అనంతరం కుట్టు మిషన్ల పంపిణీ**

**రూ.255 కోట్ల వ్యయం**

**చంద్రన్న పాలనలోనే మహిళా సంక్షేమం**

**స్వయం ఉపాధి పథకాలన్ను**

**సద్వినియోగం చేసుకోండి**

**మహిళలకు మంత్రి సవిత పిలుపు**

**అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 2 పల్లె వెలుగు.** మహిళలకు సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందఠరేగా మహిళలకు ఆర్థిక మేలు కలిగేలా నిర?యం తీసుకుంది. టైలరింగ్ లో మహిళలకు శిక్షణ అందజేసి, వారికి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేయనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మరో టైలరింగ్ లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర?యించడంపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. సమాజాభివ ృద్ధిలో మహిళలే కీలకమని గుర్తించిన టీడీపీ ప్రభుత్వాలు...వారి సాధికారితకు, ఆత్మగౌరవానికి, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యమిస్తున్నాయి. నాడు అన్న ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కులు కల్పించడంతో పాటు రాజ్యాధికారంలోనూ భాగస్వాములను చేశారు. ఎన్టీఆర్ సూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా అన్నింటా మహిళలకు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరునే మంజూరు చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు కూడా వారి పేరు మీదనే చేపడుతున్నారు. విద్య, ఉద్యోగావకాశాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదే. మహిళల అభ్యున్నతికి వెన్నంటి ఉంటూ భరోసా కల్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు వారికి ఆర్థికాభ్యున్నతి కల్పించాలని నిర?యించారు. దీనిలో భాగంగా స్వయం ఉపాధి పథకాల్లోనూ మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇంటి పట్టున ఉండే మహిళలకు ఆర్థిక భరోసా కలిగేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని నిర?యించారు. కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా వారికి కుట్టుమిషన్లను కూడా ఉచితంగా అందజేయనున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లబ్ధిదారులకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యలో ఈ శిక్షణా కేంద్రాలు ప్రారంభంకానున్నాయి.

**1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక** రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లోనూ బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గానికి చెందిన 1,02,832 మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర?యించింది. ఇందుకోసం రూ.255 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్లూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా అదే సామాజిక వర్గానికి చెందిన 11,016 మందిని ఎంపిక చేయనున్నారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చివరి దశకు చేరుకుంది.

**90 రోజుల పాటు శిక్షణ...ఉచితంగా కుట్టు మిషన్లు** మహిళలకు భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర?యించింది. 90 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది. తూతూ మంత్రంగా కాకుండా టైలరింగ్ లో నిషా?తులైన వారితో మహిళలకు శిక్షణివ్వనున్నారు. నేటి అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో ఈ శిక్షణ కొనసాగనుంది. శిక్షణ అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయనున్నారు. శిక్షణ ద్వారా ప్రావీణ్యం పొందిన మహిళలు సొంతంగా ఆదాయ ఆర్జిస్తూ, తమ కుటుంబాలకు తద్వారా సమాజానికి ఆసరాగా నిలవ్వాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయం.

**మహిళల ఆర్థిక స్వేఛకు మరెన్నో పథకాలు** సంపద స ృష్టిలో మహిళలను భాగస్వాములను చేసేందుకు చంద్రన్న ప్రభుత్వం వారిని వివిధ వ ృత్తులను ప్రోత్సహిస్తోంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేవలం టైలరింగ్ శిక్షణతోనే సరిపెట్టకుండా ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వహణ యూనిట్ల ఏర్పాటులోనూ మహిళలకే ప్రాధాన్యమిస్తున్నారు. వాటితో పాటు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమలులోనూ మహిళలకు



అవకాశం కల్పిస్తున్నారు. డెయిరీ, గొర్రెల వంటి యూనిట్లతో పాటు జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటులోనూ ముందుకొచ్చిన మహిళా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

**చంద్రన్న పాలనలో మహిళా సంక్షేమం: మంత్రి సవిత** సమాజాభివ ృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చిల్లర దుకాణాలు, కుట్టు శిక్షణ, అగరబత్తీలు, పామాయిల్ తదితర చిన్నపాటి వ్యాపారాల వైపు నడిపిస్తూనే... ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం చీరలు, పూతరేకులు, చెక్క బొమ్మలు, పిల్లల ఆట బొమ్మల తయారీలో భాగస్వాములను చేస్తోంద న్నారు. దీనిలో భాగంగా ఈ నెల ఎనిమిదో తేదీన అంతరా జతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సీఎం చంద్రబాబు నాయుడు లక్షసాధనలో భాగంగా తమవంతు సంపద స ృష్టిలో భాగస్వాములు కావాలని మంత్రి సవిత కోరారు

## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ , గుంటూరు అడిషనల్ ఎస్పీ పూజలు



**నంద్యాల జిల్లా :- పాణ్యం ప్రతినిధి:-మార్చి 2 పల్లె వెలుగు.** ప్రముఖ శైవ క్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ వరా?రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందఠరేగా ఆలయ అధికార సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు కె. నారాయణస్వామి, కె . సురేష్ శర్మ లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నాగలింగేశ్వర స్వాములవార్లకు అభిషేకములు అర్చనలు విశేష పూజలు నిర్వహించారు అనంతరం ఆశీర్వాద మంటపము నందు, పూలమాలలు, శేష వస్త్రములతో శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి పటములు ప్రసాదము వితరణ చేశారు. వీరి వెంట పాణ్యం ఎస్సై సురేంద్రనాథరెడ్డి ఏఎస్ఐ రఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నార్ను

## ఇస్కాన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా మెగా యూత్ ఫెస్టివల్ శిక్షణ తరగతులు



**రుద్రవరం ప్రతినిధి మార్చి 2 పల్లె వెలుగు.** అహోబిలం ఇస్కాన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా మెగా యూత్ ఫెస్టివల్ పరివర్తన అహోబిలం 2025 లో భాగంగా 1000 మంది హరే క ృష? సభ్యులతో శిక్షణ తరగతులు మూడు రోజుల పాటు జరగనున్నాయి ఈ కార్యక్రమంలో ఈరోజు అహోబిలం 46వ పీఠాధిపతి వారిని ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మఠం శ్రీకారం స్వామి అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు క్రీడాంబి వేణుగోపాలాచార్యులు ఇస్కాన్ భక్తులకు అహోబిలం న ృసింహ వైభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అహోబిలం ఇస్కాన్ నిర్వాహకుడు చంద్రకేశవ దాస ప్రభు, హైదరాబాద్ మియాపూర్ శ్రీరామదాస ప్రభు, తదితర హరే క ృష? భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కన్నప్ప గురుకులం 25వ వార్షికోత్సవం



**కొత్తపల్లి: పల్లె వెలుగు.** మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న భక్తకన్నప్ప గురుకులం ఆవాసము నందు 25 వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం గురుకుల ఆవాస సిబ్బంది ఘనంగా నఆదివారంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగోడు ఎంపిపి లాలం రమేష్,, క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్, ఆవాస కమిటీ అధ్యక్షులు కోట్ల ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి రఘు రాములు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ గిరిజన చెంచు విద్యార్థుల కొరకు ఆవాసాన్ని నిర్వహించడం చాలా సంతోషమన్నారు. విద్యార్థుల యొక్క అభివ ృద్ధి కొరకు తోడ్పాటు అందిస్తాను అన్నారు. చెంచు విద్యార్థులందరూ గురుకులంలో చదువుకొని, మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా, చెంచు విద్యార్థుల కొరకు,నిరాశ్రయుల కొరకు, గ్రామీణ పేద విద్యార్థుల కొరకు,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సేవా భారతి అనేక ప్రకల్పాలను నిర్వహిస్తున్నదని అందులో భాగంగానే భక్తకన్నప్ప గురుకుల చెంచు బాలుర ఆవాసాన్ని స్థాపించి వారి అభ్యున్నతి కోసం గత 25 సంవత్సరాల నుంచి ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.సమాజంలో దాత ృత్వం కలిగినటువంటి వ్యక్తుల ద్వారా, సమాజ హితం కోసం, సంస్థలకు చేయూతనిచ్చి, ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అందరూ కూడా తోడ్పడు అందించాలని, ఈ ప్రకల్పం ఉజ్వల భవిష్యత్తు కోసం మీరందరూ అండగా ఉండాలని



కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కోలాటం, భజన, సాంస్కృతిక కార్యక్రమాలతో, యోగాసనా సూర్య నమస్కార పిరమిడ్లు అందరినీ అలరించాయి.దేశభక్తి పాటల ద్వారా, స్వామి వివేకానంద ఏకపాత్ర అభినయం ద్వారా, ఆదర్శ గ్రామం యోజనలో భాగంగా వివిధ నాటకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వివిధ గ్రామాల ప్రజలకు, తల్లిదండ్రులకు పూర్వ విద్యార్థులకు ధన్యవాదములు తెలియజేశారు

## రెడీమేడ్ వ్యాపారస్థులను ప్రోత్సహించండి

**- రెడీమేడ్ షాపుల యజమానులు**



**నంద్యాల అగ్రికల్చర్ . మార్చి 02 .పల్లె వెలుగు** రెడీమేడ్ షాపుల అద్దెలు తగ్గించి వ్యాపారస్థులను ఆదుకొని స్థానిక వ్యాపారస్థులను బ్రతికించండని రెడీమేడ్ షాపుల యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు గద్వాల నరసింహరాజు, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి శేఖరప్ప, కోశాధికారి జోరావర్ సింగ్, కమిటీ సభ్యులు వినయ్, సత్యం రెడ్డి, ఆదినారాయణ, రియాజ్ స్థానిక రెడీమేడ్ వ్యాపారస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపింగ్ మాల్స్, ఆన్ లైన్ వ్యాపారాల వల్ల మా వ్యాపారాలు బాగా దెబ్బ తింటున్నాయని, షాపుల బాడుగలు కూడా రావడం లేదని, దయచేసి ప్రజలు స్థానిక వ్యాపారస్థులను ప్రోత్సహించాలని వారు కోరారు. కరోనా సమయంలో కరొనాకు లెక్క చేయకుండా పండుగలకు, పెళ్లిళ్లకు షాపులు తెరిచి బట్టలు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. దాదాపు 40, 50 రెడీమేడ్ షాపులు వ్యాపారాలు జరగక మూత పడే పరిస్థితి వచ్చిందని, కావున స్థానిక ప్రజలు, వినియోగదారులు రెడీమేడ్ షాపులను ఆదరించాలని వారు కోరారు. తక్కువ ధరకు నాణ్యత గల బట్టలను తెచ్చి విక్రయిస్తున్నామని వివరించారు. భవన యజమానులు షాపుల బాడుగలను మంచి మనసుతో తగ్గించాలని వారు కోరారు. నంద్యాల వినియోగదారులు తమను ఆదరించాలని పేర్కొన్నారు. అలాగే స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ తమకు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని అలాగే ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం. మార్చి 02 .పల్లె వెలుగు.** శ్రీశైలం లో సాంస్క ృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం వి. ప్రసాద్ మరియు వారి బ ృందం, కర్నూలు వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, తాండవ న ృత్యకరి, శివాష్టకం, జతిస్వరం, అంభపరాకు తదితర గీతాలకు వాగ్దేవి ప్రసాద్, మహతి, సాహిత్య, తపస్య, సంధ్య తదితరులు న ృత్యప్రదర్శన చేశారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ




పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

## బిగ్ టీవీ నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల ప్రతినిధి :-ఫిబ్రవరి 2 .పల్లె వెలుగు** రాష్ట్ర వ్యాప్తంగా బిగ్ టీవీ 100 మెడికల్ క్యాంపులు నిర్వహించిందని. అందులో భాగంగా నంద్యాలలో రైతు నగరం ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ మెడికల్ క్యాంపును టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై



ప్రారంభించారు . ఈ సందఠరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ముందుగా మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసిన బిగ్ టివి వారిని ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆయూరారోగ్యాలను ద ృష్టిలో పెట్టుకొని ఇలా ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యాం సుందర్ లాల్ , బద్రిశెట్టి రవి , స్టూడెంట్స్ లీడర్ ముద్దం నాగ నవీన్ మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెల్టూర్ సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**విద్యుత్ శాఖ అధికారి ఏఈ సుధాకర్**



**పల్లె వెలుగు. వనపర్తి జిల్లా ప్రతినిధి** సోమవారం వెల్టూర్ సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పెద్దమందడి మండలం విద్యుత్ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. వేసవికాలం రావడంతో ముందు జాగ్రత్తగా పవర్ ట్రాన్స్ఫార్ 3.15 ఎంవిఏ నుండి 5 ఎంవిఏ పెంచడం జరుగుతుందని, దీని వలన మరమ్మత్ చేయడం జరుగుతుందని విద్యుత్ సరఫరా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిపియడం జరుగుతుందని, రైతులు గ్రామాల ప్రజలు గమనించాలని అన్నారు. వెల్టూరు, గట్ల ఖానాపూర్, మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి, బదజపల్లి, చిలుకటోనీ పల్లి, ఉద్యాన కళాశాల విద్యుత్ సరఫరా నిలిపియడం జరుగుతుందని వారు తెలిపారు. ఆ గ్రామాల రైతులు ప్రజలు సహకరించాలన్నారు.

## చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లిన సీఎం స్టాలిన్




సంగీత జ్ఞాని ఇళయరాజా మార్చి 8వ తేదీన లండన్ లో భారీ సింఫనీ నిర్వహించబోతున్నారు. ఆసియాకు చెందిన వారు గతంలో ఎవరూ సింఫనీ నిర్వహించిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేడు చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లారు. లండన్ లో భారీ ఆర్కెస్ట్రా ప్రదర్శనకు ధైర్యంగా ముందుకొచ్చారంటూ ఇళయరాజాను స్టాలిన్ అభినందించారు. ప్రపంచవ్యాప్త తమిళ ప్రజల సంగీత శ్వాస... ఇళయరాజా అని అభివరి?ంచారు. ఈ సందఠరేగా స్టాలిన్... శాలువా కప్పి ఇళయరాజాను సత్కరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తనను కలవడం పట్ల దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఎంతో బిజీ షెడ్యూల్ లో కూడా సీఎం స్టాలిన్ తన నివాసానికి రావడం, కొంతసేపు తనతో ముచ్చటించడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. సంగీతం పట్ల ముఖ్యమంత్రి స్టాలిన్ అభిరుచి తనను ఆనందానికి గురిచేసిందని తెలిపారు.

# మిర్చి పంటను మార్కెపెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా డిమాండ్.

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 2 పల్లె వెలుగు ములుగు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు మండలంలోని కాసిం దేవి పేట దేవగిరిపట్నం ఆయా గ్రామాల్లో ఎండుమిర్చి కల్లాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని సుమారు 25 వేల ఎకరాలలో మిర్చి పంట సాగు అవుతుందన్నారు. మిర్చి పంట ఎకరానికి సాగు చేయడానికి సుమారు రెండు లక్షల పెట్టుబడి అవుతుంది అన్నారు. మిర్చి పంటకు అనేక తెగులు సోకి పెట్టుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. కావున కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్కెడ్ ద్వారా ప్రభుత్వం మిర్చి పంటకు క్వింటాకు 25 వేలు ధర చొప్పున కొనుగోలు చేసి రైతాంగమును ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను సిద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు సంఘం బృందంలో రైతు నాయకులు తోట భాస్కర్ తోట నరసింహారావు. గొర్రెకుంట శ్రీకాంత్ కట్ల నరేష్. ప్రభాకర్ మహేందర్ మల్లేష్ మొండయ్య చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన దంపతులు!



(అనంతపురం)..పల్లె వెలుగు అనంతపురం నగర శివారమైన తపోవనం వద్ద ఆదివారం మధ్యాహ్నం కారు, బైకును ఢీ కొంది. ఈ ప్రమాదం లో బైకు మీద వెళుతున్న దంపతులు రమ్య, కిరణ్ కుమార లకు తీవ్ర గాయాలయాయి. చికిత్స నిమిత్తం వీరిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తరిలించారు.తపోవనం నుండి రాంనగర్ వెళ్తుండగా ఈ పమాదం జరిగింది.ఈ సంఘటన పై పోలీసులు దారియాప్తు చేస్తున్నారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్



ములుగు జిల్లా బ్యూరో : మార్చి2 పల్లె వెలుగు వెంకటాపూర్ మండలంలోని పలు వివాహ శుభకార్యాలకు హాజరుకావాలని తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి,దనసరి. అనసూయ సీతక్క మరియు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ ఆదేశాల మేరకు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డి సూచనలమేరకు,, ఈరోజు వెంకటాపూర్(రామప్ప)మండలంలోని పెర్కపల్లి గ్రామ సీనియర్ నాయకులు-పొన్నగంటి.రవి కోడలు వివాహం(భూపాలపల్లిలో పెర్కపల్లి చెందిన సీనియర్ నాయకులు-పొతరవేని.ఓదెలు కూతురు సుస్మిత-వెంకటేష్ ల వివాహమహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భాగంగా వారితోపాటు డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల.చంద్రాకర్ రెడ్డి,గ్రామకమిటీ అధ్యక్షులు-మామిండ్ల.రాజు,బుడిగొండ.కుమార్,యూత్ నాయకులు-కండెల.నరేష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి డాక్టర్. దనసరి.అనసూయ(సీతక్క)గారి ఆదేశాలమేరకు.



ములుగు జిల్లా బ్యూరో పల్లె వెలుగు న్యూస్ మార్చి 2 జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు ఈరోజు అనగా ఆదివారంనాడు రామానుజాపూర్ గ్రామం మహేందర్-సరోజన గార్ల కూతురు మరియు పాలంపేట గ్రామంలోని పోషవేని.దేవేందర్ కూతురు గార్ల వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్ గార్లు. వారితోపాటు, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి-వేముల.చంద్రాకర్ రెడ్డి,బుడిగొండ. కుమార్,వడ్డేపల్లి. శంకర్,రాజు,పైండ్ల.ప్రసాద్ మరియు తదితర నాయకులు,గ్రామస్తులు హాజరయ్యారు.

## అల్వాల గ్రామ దేవత కోట మశమ్మ దేవతను దర్శించుకొన్న రావుల

వనపర్తి జిల్లా పల్లెవెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, అల్వాల గ్రామములో జరిగిన పెద్దమ్మ పండుగ సందర్భంగా గ్రామదేవత కోట మశమ్మను మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ దేవత ఉత్సవాలు(జాతర) ప్రజలలో భక్తిభావాలు పెంపొందించడంతో పాటు ఐక్యత కలిగిస్తాయని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా దేవాలయాన్ని నిర్మించి ఉత్సవాలు నిర్వహించిన కమిటీ సభ్యులను సహకరించిన గ్రామ పెద్దలు అల్వాల వెంకట్ రెడ్డి ని అభినందించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బి ఆర్ ఎస్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎం.డి.గౌస్, కొత్తకోట బాలయ్య



## మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం



కేసముద్రం, మార్చి 02 పల్లె వెలుగు కల్వల గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆదివారం కల్వల గ్రామంలోని రెడ్డి సంక్షేమ సంఘం వార్షిక సమావేశం సంఘం అధ్యక్షుడు మాందాటి వెంకటరెడ్డి అధ్యక్షతన రెడ్డి సంక్షేమ సంఘ స్థలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా మాందాటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంట రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మెందు జగన్ రెడ్డి, సహాయ కార్యదర్శిలుగా గుర్రం నరేందర్ రెడ్డి, కొప్పుల మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మెందు శ్రీనివాస్ రెడ్డి, ఒంటెల అనిల్ రెడ్డి, గంట మహేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు గంట బాలకృష్ణా?రెడ్డి, కొమ్మాల యాకూబ్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట అశోక్ రెడ్డి, పెరటి జైపాల్ రెడ్డి తదితరులున్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు డిమాండ్ చేశారు.




ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు) న్యూస్ ఫిబ్రవరి 2 రైతన్నలను కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మిర్చికి గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులు క్వింటాలకు 500 రూపాయలు 48 గంటల్లో బోనస్ అని చెప్పి ఇంతవరకు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇప్పటికైనా మిర్చి రైతులను గిట్టుబాటు ధర 20 వేల రూపాయలు అందించాలని మరియు కింటాకు 500 రూపాయలు బోనస్ వెంటనే వేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది

## వివాహా శుభకార్యానికి హాజరైన మాజీగ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక, నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ పాత్రికేయులు జంగిలి కోటేశ్వర్ రావు .



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 2 (పల్లె వెలుగు) ములుగు పట్టణ వాస్తవ్యులు,ప్రముఖ వ్యాపారస్తులు శ్రీమతిశ్రీ సుంకరి మాధవి రవీందర్ కుమార్తె వివాహా మహోత్సవ కార్యక్రమం ఈ రోజు ఉదయం జిల్లా కేంద్రం సమీపంలోని లీలా గార్డెన్ లో జరగగా ఈ వివాహా వేడుకలో పాల్గొన్ని నూతన వధూవరులైన నిఖితా అవినాష్ లకు అక్షింతలు వేసి మీ దాంపత్య జీవితం చిలుక గోరింకల వలె సంతోషంగా సంపూర?ంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని ఆశీర్వదించి నూతన దంపతులకు వివాహా మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ పోరిక గోవింద్ నాయక్ ,సీనియర్ పాత్రికేయులు శ్రీ జంగిలీ కోటేశ్వర్ రావు

## నూతన గృహప్రవేశం. మరియు (దోతులు కట్టించుట) కార్యక్రమానికి హాజరైన ములుగు జిల్లా జెడ్పి మాజీ చైర్మన్ ప్రస్తుత బారాస పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి. బడే నాగజ్యోతి ...

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు) న్యూస్ మార్చి 2 ములుగు జిల్లా వెంకటాపూర్ రామప్ప మండలం. కేశవాపూర్ గ్రామం లోని కేశవాపూర్ గ్రామం మాజీ ఎంపీటీసీ తొగరి అశోక్%ఙ% గీత గార్ల నూతన గృహప్రవేశం మరియు వారి పిల్లలకు నూతన వస్త్రం (దోతులు కట్టించుట) ఫంక్షన్కు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించిన.జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ప్రస్తుత ములుగు నియోజకవర్గ బారాస పార్టీ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సీనియర్ నాయకులు మల్క రమేష్ యువజన విభాగం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు రాజ్ కుమార్ బీసీ సెల్ మండల అధ్యక్షులు గుడిగందుల కుమారస్వామి మాజీ ఎంపీటీసీ స్వామి రావు పార్టీ నాయకులు మధు వేముల బిక్షపతి గండికోట కుమార్. ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకలలో మండల టిడిపి నాయకులు దేశాయ్ గురు రాజ్,,,



నందవరం పల్లె వెలుగు మార్చి2 నందవరం మండలంలోని మాచాపురం గ్రామంలో అగోలి గాంగేయుడు కుమారుడి వివాహానికి హాజరైన నందవరం మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్, టిడిపి మాజీ సర్పంచు రామన్న గౌడ్ గ్రామ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు కోటేశ్వర రావు , దేశాయి యూత్ అధ్యక్షుడు సాదిక్ , శివ, సలీం, డానియల్, గ్రామ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు పెద్ద తిమ్మయ్య, శ్రీను, హనుమన్న, యూత్ సభ్యులు, టిడిపి కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుట్ట ఫౌండేషన్ అధినేత బుట్ట శివ నీలకంఠ



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 1 ఎమ్మిగనూరు మండలంలోని బోడబండ గ్రామం నందు కురువ హనుమంతు, కురువ పద్మావతి కుమారుడు కురువ ప్రవీణ్ కుమార్ వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షాలు తెలియజేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ఈ కార్యక్రమంలో మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి,వైయస్ఆర్ సిపి మాజీ బిసి సెల్ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 2 ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కళాశాల కరస్పాండెంట్ తరుణ్ చంద్రశేఖర్, అన్నారు. శనివారం ప్రొద్దుటూరు స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ లో శనివారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి అంకాల కొండయ్య మాట్లాడారు. ప్రిన్సిపల్ చంద్ర శేఖర్ రెడ్డి ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి వారికి గణ సన్మానం



డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రొద్దుటూరు ఈ రోజు తిరుమలలో టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు

## బీరవెల్లి సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.

కేసముద్రం, మార్చి 02 పల్లె వెలుగు ఇనుగుర్తి మండలం లోని చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరవెల్లి సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థీవ దేహానికి ఆదివారం మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళి నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

## వనపర్తి జిల్లాలో రూ.879.80 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి



**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివ ృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం మరియు మండలములలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివ ృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివ ృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి క ృషా?రావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

## విఠలేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్:02 మార్చ్ / పల్లె వెలుగు** నాగలిగిద్ద మండలం ఎనాక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఠలేశ్వర రుక్మిణి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ యువత అధ్యక్షులు క ృష? ప్రసాద్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పండరి, గ్రామ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు విట్టల్, పండరీ రెడ్డి, నాగిరెడ్డి, విట్టల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరుల కలలు సాకారం కావాలి.

### రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, మాజీ ఎం.పి లు






**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మరియు మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలు దైవచింతనను, ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను, పెంపొందిస్తాయి అని వారు అన్నారు. గంగా జమునా తెహజీబ్ సంస్క ృతికి దర్పణంగా ఉన్న తెలంగాణ వారసత్వాన్ని కొనసాగిస్తూ లౌకికవాదం, మతసామరస్య పరిరక్షణకు రంజాన్ మాసం ఆదర్శప్రాయంగా నిలిచిందని తెలిపారు. ముస్లిం, మైనారిటీల అభ్యున్నతికి పదేండ్ల కె.సి.ఆర్ పాలన అనేక అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు చేసే ముస్లింల కలలు సాకారం కావాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖరరెడ్డి ఆకాంక్షించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 2 పల్లె వెలుగు** కేశవాపూర్ (ములుగు జిల్లా): తన అత్యంత సహచరుడు, తాజా మాజీ కేశవాపూర్ ఎంపీటీసీ తోగరు అశోక్– గీత నిర్మించిన నూతన గ ృహప్రవేశ ప్రవేశానికి హాజరై వారి పుత్రరత్నాలైన చిరంజీవులు హర్షవర్ధన్, అభిరామ్ లకు దోతులు కట్టించిన మహోత్సవంలో చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి కుమారస్వామి, ఎన్ హెచ్ ఆర్ సి మండల అధికార ప్రతినిధి కంచు కుమారస్వామి తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం పచ్చిమట్ల కవిత శంకరయ్యగౌడ్ ల ఏకైక పుత్రిక మానస (కీర్తన)– రాజుగౌడ్ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## రాష్ట్ర సీఎం.రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### వనపర్తి జిల్లాలో సీఎం.రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటన



**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో, రూ, 550 కోట్ల నిధులతో వివిధ అభివ ృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం, మండలాలలో 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ, 203.95 కోట్లతో, నూతన ఐటీ టవర్ నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం రూ, 200 కోట్లు భావన, 30 పడకల ఆస్పత్రి( పెబ్బేరు) నిర్మాణపు పనులకు రూ, 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివ ృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివ ృద్ధి పనులకు రూ,22.67 కోట్లు, రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో, రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ డాక్టర్.జి.చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జ మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి క ృషా?రావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతకుమారి, శివసేన రెడ్డి, ఎం. విషు?వర్ధన్ రెడ్డి, వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్స్ సురభి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన వెల్టూరు గ్రామస్తులు

### ఆర్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన జన సమూహం

**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** ఆదివారం రోజు వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్స్ లో, సీఎం. రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు వెల్టూరు గ్రామ ప్రస్తుత (మాజీ) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో బయల్దేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రస్తుత (మాజీ)సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సి.వెంకటయ్య, నరాల విజయ్ కుమార్, డిఎస్.మహేష్, ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, డి.రమేష్, ఉప్పరి రామచంద్రయ్య, సుద్దబాయి శ్రీను జిఎల్.అనంతరెడ్డి, జిఎల్.మహేశ్వర్ రెడ్డి, ఇర్కిచెట్టి దేవదానం, పట్నం సత్యన్న, నక్కల భాస్కర్, బంగరి శ్రీనివాస్, వడ్డే శేఖర్, జి.నరేంద్ర రెడ్డి, కావలి రాజు, చంద్రశేఖర్ రెడ్డి, డి.శేఖర్, కుమ్మరి కొండన్న, తదితరులు భారీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు.



## యువ శక్తిని నిర్వీర్య పరుస్తున్న పాలకుల విధానాలు

### ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్




**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి2 పల్లె వెలుగు** దేశ అభివ ృద్ధికి వెన్నెముక అయినా యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. ఈరోజు అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్,వరంగల్ లో ఏఐఎఫ్ డి వై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీరంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివ ృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్క ృతి లాంటి అనేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానోస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివ ృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని దీనివలన యువజన అభివ ృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ భ ృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను ఈ సమావేశం ప్రకటించిందని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ,యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు మంద రవి నీల రవీందర్ డి. మధుసూదన్ జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారిని అంటూ ఫోన్...

# గ్రూప్ అడ్మిన్ చేయాలని రిక్వెస్ట్.

### సైబర్ ఫోన్ కాల్స్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్సై మురళీధర్ రాజ్.



**కేసముద్రం, మార్చి 02 పల్లె వెలుగు** నేను పోలీస్ అధికారిని, సీఐ ని అంటూ పరిచయం చేసుకుంటూ మీ వాట్సాప్ గ్రూప్ లో యాడ్ చేసి అడ్మిన్ ఇవ్వాలని ఆదివారం మండలంలోని పలువురికి అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చాయి. దీంతో కలవరపడ్డ ప్రజలు పోలీస్ స్టేషన్ లో ఎస్సైని సంప్రదించారు. ప్రజలు అనుమానాస్పద ఫోన్ కాల్స్ తో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు పాల్పడేవారు ఇలాంటి ఫోన్ కాల్స్ చేస్తూ, వాట్సాప్ ద్వారా మెసేజ్ లు పంపుతూ ఉంటారని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. ఇలాంటి ఏమైనా అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా మెసేజ్ లు వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా 1930 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. తొందరపడి ఎవరు కూడా ఇలాంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్ కు బదులు ఇవ్వవద్దని ప్రజలను కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, మార్చి 02 పల్లె వెలుగు** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అరిగే గోపయ్య– దుర్గమ్మ గార్ల మనుమరాలు భార్గవి – శ్రీకాంత్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, బండారు దయాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, అరిగే విజేందర్, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ అయూబ్ ఖాన్, యాదగిరి, నాయకులు దామరకొండ ప్రవీణ్, మెట్టు రవీందర్ రెడ్డి, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కోమాకుల రమేష్, పరిపూర? చారి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు



**కేసముద్రం, మార్చి 02 పల్లె వెలుగు** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని గిరిజన ఆరాధ్య దైవంగా కొలిచే మేడారం సమ్మక్క సారలమ్మలను ఆదివారం కేసముద్రం మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర సందర్భంగా కేసముద్రం మండల ప్రజలందరూ పాడిపంటలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అందరిని చల్లంగా చూడాలని కోరుకున్నారు.

# వనపర్తి లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన
# రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి




**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** వనపర్తి లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నా రెడ్డి ఘన స్వాగతం పలికారు. ముందుగా వనపర్తిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ కాలేజీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. వనపర్తి జీజీహెచ్ భవన నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) పాఠశాల, జూనియర్ కాలేజీ భవనాలు మరియు వనపర్తి ఐటీ టవర్, శ్రీ రంగాపురం దేవాలయం పనులు, పెబ్బేరు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం, రాజానగరం, పెద్దమందడి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, సీసీఆర్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కేడీఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో ప్రజాపాలన బహిరంగ సభకు నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహా, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృషా? రావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఏఐసీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ వర్టికల్ నేషనల్ హెడ్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వివిధ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ముఖ్య పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.







## జనం సమస్యలే కాదు.. సంక్షేమంలోనూ ముందుంటారు!

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా పల్లె వెలుగు మార్చి 02:** ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకొస్తూ పరిష్కారం మార్గం చూప్పిస్తున్న కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు వారి కుటుంబాల సంక్షేమంలోనూ ముందున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరాన్ని ఆయన స్థానిక ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. జన చైతన్య కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల కుటుంబాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. తన వంతుగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాములు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎం పల్లి పద్మారెడ్డి, నాయకులు కాసం మైపాల్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి,రహీం కొండూరి మురళి పంతులు ఏనుగు సీతారాంరెడ్డి గగన్, గంప కృష?, మొగిలి రాఘవరెడ్డి కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్..

### – శ్రీ చైతన్య సంస్థల ఫౌండర్, చైర్మన్ బి.ఎస్ రావు వారి జ్ఞాపకార్థంగా..




**కాప్రా, పల్లె వెలుగు మార్చి 02:** మెహదీపట్నం జోన్ లో ఉన్న వివిధ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ అత్యంత ఘనంగా దమ్మాయిగూడ బ్రాంచ్ గ్రౌండ్స్ లో ఎంతో అదుతేంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనరల్ సెక్రటరీ (తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్) పి. మల్లారెడ్డి, రిటైర్డ్ జిల్లా క్రీడల అధికారి (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ) బలరాం, మెహదీపట్నం జోన్ ఏ. జి. ఎం, బి.కృష?, ఆర్ ఐ ఎం .హరికృష?, రామ్ రెడ్డి, మెహదీపట్నం జోన్ ప్రిన్సిపల్స్, వ్యాయామం అధిపతుల ఆర్ పి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాజ్యోతి తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెహదీపట్నం జోన్ లో ఉన్న 16 బ్రాంచ్ లు సెమీ ఫైనల్ విన్నర్స్ ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ బ్రాంచీల బృందానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఎంతో క్రమ శిక్షణతో చేసిన మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాక్టర్ బి.ఎస్.రావు భవన్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అదుతేంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ బాల, బాలికల విభాగాలలో త్రో బాల్, వాలీబాల్, షాట్ పుట్, షటిల్, బాడ్మింటన్, రన్నింగ్ రేస్ మొదలైన పోటీలు నిర్వహించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు జాతీయ, అంతర్జాతీయ, ఒలంపియాడ్, ఐఐటి, నీట్, ఐఏఎస్ ర్యాంకులే కాకుండా క్రీడలలో కూడా తమ విద్యార్థులను అత్యుత్తమ శిక్షణతో తీర్చి దిద్దారని అనడంలో అతిశయోక్తి లేదు. ఈ కార్యక్రమంలో సుమారు 1300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో తమ ప్రతిభను చూపించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా శిక్షణ ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు, డీన్, ఏవోలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచవటి హనుమాన్ మందిరం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గ్టుపు మచ్చేందర్గారు

**నారాయణఖేడ్ /మార్చ్ /02/ పల్లె వెలుగు**

కంగ్టి మండలంలోని బోర్గి శివారు లో పంచవటి హనుమాన్ మందిరం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గ్టుపు మచ్చేందర్ పాల్గొని, హనుమాన్ స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, “ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి మానసిక శాంతిని అందిస్తాయి. ఆలయ నిర్మాణం వల్ల భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడుతుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, సీతారాం తండా మాజీ సర్పంచ్ రాజు, యోగేష్ పటేల్, జగదీష్, గజానందు, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తుల హర్షధ్వానాల మధ్య విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## వివాహ మహెూత్సవంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గ్టుపు మచ్చేందర్



**నారాయణఖేడ్ మార్చ్ /2/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ నియోజకవర్గ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి గారి వివాహ మహెూత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ సందరరేగా లి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గ్టుపు మచ్చేందర్ ప్రత్యేకంగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, కృషా?పూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, నెమలిమెట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, సీతారాం తండా తాజా మాజీ సర్పంచ్ రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వివాహ వేడుక సందరరేగా అతిథులంతా కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com